వైఎస్ఆర్-అన్నమయ్య

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

బుధవారం 03 జనవరి 2024


## మంగంపేట పునరావాస గ్రామాల్లో నాసిరకంగా రోడ్డు పనులు

- క్షేత్రస్థాయిలో కొనసాగుతున్న కమీషన్ల పర్వం
- సర్వత్రా విమర్శలు గుప్పిస్తున్న వైనం

ఓబులవారిపల్లె, జనవరి 2, ప్రభాతవార్త



ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన మంగంపేట ఏపీఎండీసీ పరిధిలో ఉన్న పునరావాస గ్రామాలైన హరిజనవాడ, అరుంధతీవాడ గ్రామాల్లో మట్టి రోడ్ల నుంచి సీసీ రోడ్ల వరకు నాసిరకంగా పనులు చేపట్టడంతో పాటు ఇటీవల వేసిన సీసీ రోడ్లు సైతం బీటలు వారి నాణ్యతకు తిలోదకాలు ఇవ్వడంతో ఎంత మాత్రం నాణ్యతగా రోడ్డు వేశారో అర్థం అవుతోందని పలువురు విమర్శిస్తున్నారు. కోట్లాది రూపాయలు ఏపీఎండీసీ సంస్థ ద్వారా మంగంపేట వాసు గ్రామాలన మౌలిక వసతులు అభివృద్ధి కోసం రూ.100 కోట్లతో ఏపీఎండీసీ సంస్థ అభివృద్ధి పనులు చేయపడుతుంటే అందులో పనిచేస్తున్న కాంట్రాక్టర్లు జేబులు నింపుకునేందుకు శుద్ధ, ఎర్రమట్టి ఆ తరువాత సీసీ రోడ్డు సైతం నాసిరకంగా వేస్తూ క్షేత్రస్థాయిలో కమీషన్ల పర్వం కొనసాగిసఉస్తున్నారని ఆరోపణలు లేకపోలేదు. ఇప్పటికైనా ఏపీఎండీసీ ఎండీ చొరవ చూపి మౌలిక వసతులుపై ఆరాతీసి పనులను పర్యవేక్షిం చాల్సిన అవసరంఉందని ప్రజలు కోరుతున్నారు.

## అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయండి

- జిల్లా కలెక్టరు విజయరామరాజు

పులివెందుల జనవరి 2, ప్రభాతవార్త



పులివెందులలో జరుగుతున్న అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టరు విజయరామరాజు సూచించారు. పులివెందుల పట్టణంలోని క్రికెట్ స్టేడియం, బనానా ప్యాక్‌హౌస్ పనులను మంగళవారం ఆయన పాడా ఓఎస్డీ అనిల్‌కుమార్‌రెడ్డితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా పనుల పురోగతిని అధికారులతో అడిగి కలెక్టరు తెలుసుకున్నారు. అనంతరం ఆర్‌అండ్‌బీ గెస్ట్‌హౌస్‌లో శాఖల వారిగా సమీక్షించారు. ఈ సమీక్షలో ఆర్‌అండ్‌బి, మోడల్‌టౌన్ ప్రతినిధులు, మున్సిపల్, ఏపీ టూరిజం శాఖ అధికారులతో అభివృద్ధి పనుల పురోగతిపై చర్చించి సలహాలు, సూచనలు ఇచ్చారు. అభివృద్ధి పనుల్లో ఎక్కడా రాజీపడవద్దని తెలిపారు. ఈ సమీక్షలో ఆర్డీవో వెంకటేశ్వర్లు, మున్సిపల్ కమీషనరు నరసింహారెడ్డి, ఆర్‌అండ్‌బీ ఈఈ సిద్దారెడ్డి, మోడల్‌టౌన్ ప్రతినిధులు, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

### కేసీఆర్ ప్రజా వ్యతిరేక ప్రభుత్వాన్ని దించడంలో

# వైఎస్ఆర్‌టీపీ పెద్దపాత్ర పోషించింది

- కాంగ్రెస్‌లో చేరేందుకు ఎటువంటి అభ్యంతరం లేదు
- వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల





వేంపల్లె, జనవరి 2, ప్రభాతవార్త

తెలంగాణలో కేసీఆర్ ప్రజావ్యతిరేక ప్రభుత్వాన్ని దించడంలో వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ పెద్దపాత్ర పోషించిందని ఆ పార్టీ అధ్యక్షురాలు షర్మిళ అన్నారు. వేంపల్లెలోని ఇడుపులపాయలో దివంగత వైఎస్ఆర్ సమాధి వద్ద మంగళవారం కుటుంబ సభ్యులతో కలిసి ఆమె నివాళులరి ్పంచారు. తన కుమారుడు వైఎస్ రాజారెడ్డి పెళ్లి శుభలేఖను వైఎస ఆర్ సమాధి వద్ద ఉంచి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె విలేకర్లతో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీతో కలిసి పనిచేయాలని ఇదివరకే నిర్ణయించామని తెలిపారు. అందుకే తెలంగాణలో కాంగ్రెస్‌కు మద్దతు ఇచ్చామన్నారు. అందువల్లే తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని ఆమె అన్నారు. 31నియోజకవర్గాల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు 10వేలలోపు మెజార్టీతో గెలిచారన్నారు. ఒకవేళ వైఎస్ఆర్‌టీపీ ఎన్నికల్లో పోటీ చేసి ఉంటే కాంగ్రెస్‌కు ఇబ్బంది ఉండేదన్నారు. ఈ కృతజ్ఞత భావం కాంగ్రెస్ పార్టీకి కూడా ఉందన్నారు. వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ త్యాగానికి విలువ కూడా ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు తమకు ఎటువంటి అభ్యంతరం లేదన్నారు. దేశంలో అతిపెద్ద సెక్యులర్ పార్టీ కాంగ్రెస్ అని, ప్రతి ఒక్కరికీ భద్రత ఇచ్చే పార్టీ కాంగ్రెస్ పార్టీనే అన్నారు. అందుకే కాంగ్రెస్‌ను బలపరిచేందుకు నిర్ణయించుకున్నామని తెలిపారు. ఈ క్రమంలోనే రేపు ఢిల్లీకి వెళ్తున్నామని, ఒకటి, రెండు రోజుల్లో అందరి ప్రశ్నలకు సమాధానం దొరుకు తుందన్నారు.

**- షర్మిళకు ఘన స్వాగతం**

వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు షర్మిళారెడ్డి మంగళవారం ఇడుపులపాయకు రావడంతో వైకాపా నేతలు ఘనంగా స్వాగతం పలికారు. కుమ్మరాంపల్లెలో వైకాపాకు చెందిన కొందరు నాయకులు భారీగా బాణసంచా పేల్చి స్వాగతం పలికారు. వైఎస్ఆర్‌సీపీ నాయకులు జయరామిరెడ్డి, వార్డు మెంబరు వెంకటేష్‌తో పాటు పలువురు వైకాపా నేతలు ఇడుపులపాయలో షర్మిళను కలిశారు.

### గంగనపల్లె ఎత్తిపోతల పథకానికి

# ఎంపీ అవినాష్‌రెడ్డి శంకుస్థాపన

రైతు పక్షపాతి జగన్‌మోహన్‌రెడ్డి

3వేల ఎకరాలకు సాగునీరు : ఎంపీ అవినాష్‌రెడ్డి





బద్వేలు , జనవరి 2(ప్రభాతవార్త)

కాశినాయన మండల రైతుల చిరకాల కోరిక అయిన గంగనపల్లె ఎత్తిపోతల పథకాన్ని ఎంపీ అవినాష్‌రెడి మంగళవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎంపీ అవినాష్‌రెడ్డి మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా కాశినాయన మండల రైతులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని గతంలో ఈ విషయాన్ని ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి విన్నవించడంతో ఆయన అనుమతితో నేడు గంగనపల్లె ఎత్తిపోతల పథకానికి శ్రీకారం చుట్టామన్నార. ఈ ప్రాజెక్టు బ్రహ్మం సాగర్ ఎడమ కాలువ నుంచి గంగనపల్లె అక్కడినుంచి వరికుంట్ల, ఇటుకలపాడు, సావిశెట్టపల్లె, కోనరాజుపల్లె గ్రామాలకు మూడు చెరువులకు నీరందిస్తూ 3 వేల ఎకరాలకు సాగునీరు అందజేసే ప్రక్రియ జరుగుతుందన్నారు. ముఖ్యమంత్రి రైతుల పక్షపాతి అని అనుకున్నది నెరవేర్చడమే కాకుండా ఇచ్చిన మాట ప్రకారం కట్టుబడి పనిచేసే వ్యక్తి జగన్ మోహన్‌రెడ్డి అన్నారు.రైతుల పక్షపాతిగా జగన్ మోహన్‌రెడ్డి అనేక పథకాలనురైతుల కోసం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. నియోజకవర్గం అభివృద్ధికి ఆనాడు ముఖ్యమంత్రి ఇచ్చిన మాట ప్రకారం అబివృద్ధి జరుగుతుందన్నారు. ఎమ్మెల్సీ డిసి.గోవిందరెడ్డి మాట్లాడుతూ కాశినాయన మండల రైతులకు గంగనపల్లి ఎత్తిపోతల పథకం ఒక వరమని ఈ ప్రాంత రైతులు గతంలో ఎన్నో ఇబ్బందులకు గురవుతున్నారని, నీరున్నా పంటలు పండించుకునే దుస్తితిలో ఉన్నారన్నారు. నేడు గంగనపల్లె ఎత్తిపోతల పథకం ద్వారా మూడు చెరువులకు నీరు అందించడం జరుగుతుందన్నారు. ఇచ్చిన మాట ప్రకారం ఈ ప్రాంత రైతాంగాన్ని దృష్టిలో ఉంచుకుని వారిక చేదోడు, వాదోడగా ఉండడం జరుగుతుందన్నారు. ఎమ్మెల్యే డాక్టర్ సుధ మాట్లాడుతూ రైతుల కోసం అహర్నిషలు పాటుపడే ముఖ్యమంత్రి లాంటి నాయకుడు మనకు దొరకడం మన అదృష్టమని, ఈ ప్రాంత రైతాంగాన్ని దృష్టిలో ఉంచుకుని వేలాది రైతుల కుటుంబాలకు అండగా ఉంటూఎత్తిపోతల పథకం ద్వారా ప్రతి రైతుకు మేలు జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కడప మేయర్ సురేష్‌బాబు, ఫుడ్ కమిషన్ చైర్మన్ చిత్తా విజయప్రతాప్‌రెడ్డి, అడా చైర మ్ న్ సింగసాని గురుమోహన్, రాష్ట్ర సగర కార్పోరేషన్ చైర్మన్ రమణమ్మ, దేవసాని ఆదిత్యరెడ్డి, పంచాయతీరాజ్ మెంబర్ నాగార్జునరెడ్డి, మాజీ మార్కెట్‌యార్డు చైర్మన్ రమణారెడ్డి, మున్సిపల్ చైర్మన్ రాజగోపాల్‌రెడ్డి, శింగసాని శివయ్య, కేశవరెడ్డి, నాగిరెడ్డి శ్రీకాంత్‌రెడ్డి మరియు వైసీపీ నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.



# జన సంక్షేమమే జగన్ ప్రభుత్వ ధ్యేయం

## నూతన పెన్షన్ల పంపిణీలో డిప్యూటీ సీఎం అంజాద్‌బాష

కడప జనవరి 2, ప్రభాతవార్త



ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వంలో జన సంక్షేమమే ధ్యేయమని, దేశంలో ఎక్కడా లేని విధంగా ప్రతి పేద బడుగు బలహీన వర్గాల ప్రజల గడపకు వెళ్లి సూర్యుడు ఉదయించకనే తలుపు తట్టి పెన్షన్ అందించడం జరుగుతోందని మనసున్న ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డికి ఆశీర్వాదాలు, దీవెనలు అందించాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎస్ బి అంజాద్ భాష అన్నారు. మంగళవారం స్థానిక వైయస్సార్ ఆడిటోరియంలో మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో వైయస్సార్ పెన్షన్ కానుక కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎస్ బి అంజాద్ భాష అతిథిగా పాల్గొని మాట్లాడుతూ వైయస్సార్ పెన్షన్ కానుక వారోత్సవాలు సంక్రాంతి పండుగ ముందుగానే వచ్చిందని వైయస్సార్ పెన్షన్ కానుక కార్యక్రమం జిల్లా వ్యాప్తంగా పండుగ వాతావరణం లో ఘనంగా నిర్వహించుకోవడం జరుగుతోందని అన్నారు. ప్రభుత్వంపై ఆర్థిక భారం పడుతున్న, కరోనా కష్టాలు వెంటాడినప్పటికీ అవ్వ తాతలకు, అక్క చెల్లెమ్మలకు, దివ్యాంగులకు, దీర్ఘ వ్యాధిగ్రస్తులకు ముఖాల్లో ఆనందం చూడాలన్న తపనతో ఏటా రూ.19 వేల కోట్లు పెన్షన్ల ఖర్చు చిరునవ్వుతో ఈ ప్రభుత్వం అందించడం జరుగుతుందని అన్నారు. ఎమ్మెల్సీ ఎం. వి. రామచంద్రా రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం లో సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్ళుగా ముందుకు వెళ్తోందని అన్నారు.

అనంతరం నగర డిప్యూటీ మేయర్ నిత్యానంద రెడ్డి, ముంతాజ్ బేగం, స్థానిక కార్పొరేటర్ సూర్యనారాయణ రావు, ఇతర కార్పొరేటర్లు, లబ్ధిదారులు వైయస్సార్ పెన్షన్ కానుక పై ప్రసంగించారు. తదనంతరం వైఎస్ ఆర్ పింఛన్ కానుక పోస్టర్ను ఆవిష్కరించారు. లబ్దిదారులకు పెన్షన్లు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఎస్. బి. అంజాద్ బాషా చేతులమీదుగా పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు అఫ్జల్ ఖాన్, నరపురెడ్డి సుబ్బారెడ్డి, సుబాన్ బాషా,ఆర్ఎస్ఐ తోట కృష్ణ, ఇతర కార్పొరేటర్లు, డివిజన్ ఇంచార్జీ లు, వైకాపా నాయకులు, నాయకురాళ్ళు తడితరులు పాల్గొన్నారు.

# నెరవేరనున్న దశాబ్దాల కల..

- రాయచోటి సిగలో మరో కలికితురాయి వంద పడకల ఆసుపత్రి

ప్రారంభ ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి

రాయచోటి రూరల్, జనవరి 2, ప్రభాతవార్త




అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటిలో వంద పడకల ఆసుపత్రి రూపంలో మరో కలికితురాయి ఏర్పాటైంది. అన్ని రంగాల్లో వెనకబాటుకు గురైన రాయచోటి పట్టణ పరిధిలో దశాబ్దాల పోరాటం ఫలితం ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి కృషితో వంద పడకల ఆసుపత్రి పేద మధ్య తరగతి ప్రజల పట్ల సంజీవినిగా మారింది. రాయచోటి నియోజకవర్గ పరిధిలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి ద్వారా 9 మండలాల ప్రజలకు వైద్య సేవలు అందుతున్నాయి. 50 పడకల ఆసుపత్రిని వంద పడకల ఆసుపత్రిగా మార్చాలంటూ దశాబ్ధాలుగా రాజకీయంగానూ, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో పోరాటాలు చేశారు. గత ప్రభుత్వాలలో స్పందన కనిపించలేదు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఎమ్మెల్యే కృషి పట్టుదలతో వంద పడకల ఆసుపత్రిగా అప్‌గ్రేడ్‌గా చేయించి నిధులు మంజూరు చేయించడంలో సఫలీకృతులయ్యారు. ఎటువంటి ఉద్యమాలు, డిమాండ్లు లేకుండానే సీఎం జగన్ వందపడకల ఆసుపత్రికి నిధులు మంజూరు చేశారు. ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి కృషితో త్వరితగతిన నిర్మాణ పనులు పూర్తయ్యాయి. ఇందులో భాగంగా వంద పడకల ఆసుపత్రి నిర్మాణంలో గ్రౌండ్‌ఫ్లోర్, మొదటి అంతస్తు, 2వ అంతస్తులలో వైద్య విభాగాలను ఏర్పాటు చేశారు. ఆయన కృషితో మెరుగైన వైద్య సౌకర్యాలు కల్పన సాకారమైంది. ఇప్పుడున్న విభాగడాలకు తోడుగా ఎముకల విభాగం, కంటి, ఈఎన్‌టీ విభాగాలు కూడా ఏర్పాటవుతున్నాయి. ప్రస్తుతం ఇక్కడ రోజూ ఆరేడు వందలకు పైగా ఓపీ సేవలు అందుతున్నాయి. రాను రాను 1200, 1500కు ఓపీ సేవలు పెరగనున్నాయి. ప్రస్తుతం ఇక్కడ 26 మంది వైద్యాధికారులు, 73 మంది వైద్య సిబ్బంది నియమించబడ్డారు. 6వ తేదీ ప్రారంభం కానున్న నిర్మాణ పనులను ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి మంగళవారం పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు బేపారి మహ్మద్ ఖాన్, ఆసుపత్రి పర్యవేక్షకుడు డేవిడ్ సుకుమార్, వైద్యాధికారులు బండారు కిరణ్‌కుమార్, రెడ్డిమహేశ్వరరాజు, రెడ్డి భాస్కర్‌రెడ్డి, లక్ష్మీ ప్రసాద్, ఖదీర్, ఏపీఎంఎస్ఐడీసీడీఈ రాజగోపాల్‌రెడ్డి, నాయకులు అన్నా సలీం, పార్టీ పట్టణ అధ్యక్షుడు రియాజుర్ రెహమాన్ తదితరులు పాల్గొన్నారు.

# పేదింటి పెద్దకొడుకు సీఎం జగన్

## రూ.3వేలు పెన్షన్‌ను పెంచి మాట నిలబెట్టుకున్న సీఎం

## నూతన పింఛన్ల పంపిణీలో ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి



రామాపురం, జనవరి 2, ప్రభాతవార్త

పేదింటి పెద్దకొడుకు సీఎం జగన్ అని వైఎస్ఆర్ ఈపీ అధ్యక్షుడు ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. మంగళవారం రామాపురం మండల కకేంద్రంలో జరిగిన పెన్షన్ పెంపు ఆరోగ్యశ్రీ కార్డులను మరియు నూతన పెన్షన్ పంపిణీలో శ్రీకాంత్‌రెడ్డి పాల్గొన్నారు. మాజీ ఎంపీపీ గడికోట జనార్ధనరెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో తొలుత సీఎం జగన్ అవ్వా తాతలకు రాసిన లేఖను శ్రీకాంత్‌రెడ్డి చదివి వినిపించారు. శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ మలిసందెలో ఆసరా కోసం ఎదురు చూసే అవ్వాతాతలకు సీఎం జగన్ అండగా నిలుస్తున్నారన్నారు. చంద్రబాబు సీఎంగా ఉన్నప్పుడు ఒకరు చనిపోతే కానీ మరొకరికి పెన్షన్ ఇచ్చే వారు కాదన్నారు. మహానేత వైఎస్ఆర్ సాచురేషన్ పద్ధతిలో అర్హులైన వారందరికి పెన్షన్లు మంజూరు చేశారన్నారు. సీఎం జగన్ ఇప్పుడు 66.34 లక్షల మందికి పెన్షన్లు ఇస్తున్నారని నెలకు రూ.1900 కోట్లు, ఏడాదికి రూ.23,556 కోట్లను పింఛన్లకు మంజూరు చేయడం హర్షణీయ మన్నారు. ఆరోగ్యశ్రీ పరిమితి రూ.5లక్షల నుంచి రూ.25లక్షలకు పెంచడం మరో మైలురాయని పేర్కొన్నారు. మండలంలో 10314 కార్డులను క్యూఆర్ కోడ్‌తో కలిగిన ఆరోగ్యశ్రీ కార్డులను ప్రభుత్వం జారీ చేస్తోందన్నారు. ఆరోగ్యశ్రీ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకుంటే సభ్యుల ఆధార్ నంబరు కానీ ఆరోగ్య శ్రీ కార్డు నెంబరు ద్వారా కానీ లాగిన్ అయ్యే అవకాశం ఉందన్నారు. ఈ యాప్ ద్వారా ఆరోగ్యశ్రీ ద్వారా గుర్తింపు పొందిన ఆసుపత్రుల వివరాలు ఆరోగ్య మిత్రలకు వివరాలు చూసుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ రెస్కో చైర్మన్ కృష్ణారెడ్డి, జడ్పీటీసీ మాసన వెంకటరమణ, మార్కెట్ కమిటీ ఛైర్మన్ కర్ణపు విశ్వనాథరెడ్డి, వైస్ ఎంపీపీలు రవిశంకర్‌రెడ్డి, బాబు, సింగల్ విండో అధ్యక్షులు పెద్దిరెడ్డి ఆదినారాయణరెడ్డి, వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్ ఆంజనేయులు, యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సూరం వెంకట సుబ్బారెడ్డి, సర్పంచులు నాగభూషణ్‌రెడ్డి, వెంకటరెడ్డి, సునీల్, ముక్కోటి బసిరెడ్డి, ఆంజనేయులు, రామాంజులు, శంకరయ్య, ఆయూబ్, వెంకటరామిరెడ్డి, రఘురామయ్య, శివయ్య, ముంగర సుబ్బయ్య, ఎంపీటీసీలు మౌలా, రేఖం నారాయణ, సుబ్బారెడ్డి, యశోధమ్మ, ఖాదర్ వలీ, నాయకులు గోపాల్‌రెడ్డి, రషీద్ అహ్మద్, సత్యా యాదవ్, శ్రీధర్‌రెడ్డి పాల్గొన్నారు.

## సమ్మె ఆగదు,..చెత్త తొలగదు..?

రాజంపేట,జనవరి 2 ప్రభాతవార్త



2024 నూతన సంవత్సర శుభాకాంక్షలు అధికారులు ప్రజలు ఘనంగా జరుపుకుంటున్నారు.అయితే ఇదే నూతన సంవత్సర శుభాకాంక్షలను వీధుల్లో ఉన్న చెత్త కుప్పలు కూడా సంబరంగానే జరుపుకున్నట్టు తెలుస్తుంది. పేరుకే మున్సిపాలిటీ అనడం తప్ప ప్రగతిలో అంతా శూన్యమనే పట్టణ ప్రజలు చెప్పుకుంటున్నారు.మున్సిపాలిటీ అనగానే పరిశుభ్రతకు అన్ని రకాల అన్ని విధాల ఆదర్శంగా ఉండాలి.ఆ విధంగా ఉండేందుకు పట్టణ ప్రాంతాన్ని ప్రభుత్వం అక్కడ వచ్చే ఆదాయ వనరులను బట్టి మున్సిపాలిటీ ప్రాంతంగా నిర్దేశిస్తుంది ఆదర్శంగా ఉండాల్సిన మున్సిపాలిటీ పట్టణం మురికి నిలయంగా మారి ప్రజలకు అనునిత్యం దుర్వాసన వెదజల్లుతూ ముక్కులు మూసుకొని రోడ్ల వెంబడి నడిచే పరిస్థితి రాజంపేట మున్సిపాలిటీ పట్టణం తెచ్చి పెట్టిందనడంలో ఏమాత్రం సందేహమే లేదనీ చెప్పవచ్చు.

కమిషనర్ కళ్ళ ఎదుటే ఆయన కార్యాలయానికి వెళ్లే రోడ్డుకు ఇరువైపులా దారువాసన వెదజల్లుతూ చెత్తకుప్పలు దర్శనమిస్తుంటే ఆయన చూస్తూ కారులో కార్యాలయం వెళ్లడం దారుణంగా ఉన్నట్లయితే తెలుస్తుంది.కార్మికులు సెమ్మెలోకి ఈరోజు కొత్తగా ఏమి వెళ్లలేదు.గత కొద్ది రోజులుగా కార్మికులు నిరవధికంగా సమ్మె చేస్తూనే ఉన్నారు.వీటి పట్ల ప్రత్యమ్నాయ చర్యలు చేపట్టి పరిశుభ్రతను చేయాల్సిన సంబంధిత అధికారైనా మున్సిపాలిటీ కమిషనర్ చూస్తునే పట్టణ ప్రాంతాన్ని మారు మూల పల్లెలో ఉండే దిబ్బల కంటే అధ్వానంగా చేస్తున్నారంటే అది ఆ అధికారి విజ్ఞతకే తెలును అంటున్నారు.ఏటా ఎంతో ఆదాయం ఉన్నప్పటికీ కార్మికుల లేని పట్టణంలో కూలీలు పెట్టి చెత్తకుప్పలెత్తించేందుకు కూడా కమిషనర్ పట్టించుకోకుండా విఫలమయ్యారను కోవడంలో రోడ్డుకు ఇరువైపుల ఉన్న పట్టణం లోని చెత్తకుప్పలే నిదర్శనమని చెప్పుకోవచ్చు. స్థానిక ఎమ్మెల్యే మేడ మల్లికార్జునరెడ్డి అపరిశుభ్రత పట్ల ఎప్పటికప్పుడు చర్యలు తీసుకొని పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచే బాధ్యత ప్రత్యేకంగా తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ను ఆదేశించడం కూడా జరిగింది.

## ఎన్నికల హామీలను వేరవేర్చాం..

దువ్వూరు, జనవరి 2, ప్రభాతవార్త:



ఎన్నికలకు ముందు అంచలం చెలుగా పింఛన్లు రూ.3వేలు చేస్తామని సీఎం జగన్‌మోహన్‌రెడ్డి హామీ ఇచ్చారని ఆ హామీని పూర్తిగా నెరవేర్చిన ఘనత ప్రభుత్వానిదే అని ఎమ్మెల్యే రఘురామిరెడ్డి అన్నారు. మంగళవారం మండల పరిధి లోని చింతకుంట, బుక్కాయపల్లె గ్రామాల్లో పెంచిన పింఛను డబ్బులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఒక మైదుకూరు నియో జక వర్గంలోనే ప్రతి నెలా రూ.10కోట్ల మేర వృద్దులకు, వికలాంగులకు, వితంతువులకు, చేనేతలకు, డప్పు కళాకారులకు పంపిణీ చేస్తున్నామన్నారు. సంక్రాంతికి ముందే వృద్దులకు పండగ వచ్చిందన్నారు. గతంలో రూ.2వేలు ఇచ్చే పింఛను ఏటా పెంచుతూ రూ.3వేలు చేసిన ఘనత సీఎంకే దక్కుతుందన్నారు. దేశంలో ఎక్కువగా పింఛను డబ్బులు ఏపీలో ఇవ్వడం జరుగుతోందన్నారు. మండ లంలో 181 మందికి కొత్త పింఛను డబ్బులు పంపిణీ చేశారు. అనంతరం నీలాపురం ఎంపీటీసీ సుబ్బరాయుడు ఆరోగ్య సరిగా లేకపోవడంతో ఎమ్మెల్యే పరామర్శించారు. అతని యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఎంపీపీ కానాల జయచంద్రారెడ్డి, సర్పంచులు వీరారెడ్డి, చింతకుంట సుబ్బారెడ్డి, హరినాథ్‌రెడ్డి పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ సమస్యలు పరిష్కరించాలి

దువ్వూరు, జనవరి 2, ప్రభాతవార్త



20 రోజులుగా తమ డిమాండ్ల పరిష్కారానికి సమ్మె చేస్తున్నామని ప్రభుత్వం పరిష్క రించాలని ఎంపీడీవో జగదీశ్వర్‌రెడ్డి, తహసీల్దారు రమాకుమారికి మంగళ వారం అంగన్‌వాడీ సిబ్బంది వినతి పత్రం అందించారు. తమను పట్టించుకోవాలని వారు కోరారు. కనీస వేతనం రూ.26వేలు, ఇతర సౌకర్యాలు కల్పించాలని కోరుతున్నట్లు తెలిపారు. తమ పట్ల మొండి వైఖరితో ప్రభుత్వం ఉందని ఇప్పటికైనా స్పందించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు ఆయేషా, స్వర్ణలత, దాక్షాయణి తదితరులున్నారు. బహుజన సమాజ్‌పార్టీ జిల్లా అధ్యక్షుడు జయరాం మద్దతు తెలిపారు.

## న్యాయవిజ్ఞాన సదస్సు

కడప లీగల్, జనవరి 2, ప్రభాతవార్త

ప్రభుత్వ బాలుర వసతి గృహం, ప్రభుత్వ పరిశీలన గృహాన్ని మంగళ వారం జిల్లా న్యాయసేవాధికార సంస్థ సెక్రటరీ కం సీనియర్ సివిల్ జడ్జీ ఎస్.బాబా ఫకృద్దీన్ విజిట్ చేసి న్యాయ విజ్ఞాన సదస్సులు నిర్వహించారు. అనంతరం ఆయన మాటాడుతూ 2015 న్యాయ సేవల పథకం గురించి వివరించి పిల్లల పట్ల ఎప్పటికప్పుడు తగు జాగ్రత్తలు వహించాలని తెలిపారు. జువైనల్ జస్టీస్ చట్టం న్యాయ సహాయం రక్షణ సలహా వ్యవస్థ ఉచిత న్యాయ సహాయం వంటి అంశాలను గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో గౌరవ 1వ అదనపు జూనియర్ సివిల్ జడ్జీ మరియు జువైనల్ జస్టీస్ బోర్డు జడ్జీ శ్రీమతి నందిని, అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీనివాసులు, ప్రభుత్వ బాలుర వసతి గృహం సూపరింటెండెంట్ వైద్యాధికారి, పిల్లలు పాల్గొన్నారు.

## బలోపేతం దిశగా కాంగ్రెస్

కడప వైద్యవిభాగం, జనవరి 2, ప్రభాతవార్త



కడప నగరంలోని 50 డివిజన్లు బలోపేతం దిశగా కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తోందని నగర అధ్యక్షులు వై.విష్ణుప్రీతంరెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మంగళ వారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో ఏర్పాటు చేసిన కడప అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించిన 50 డివిజన్ల ఇన్‌చార్జిల సమావేశంలో నగర అధ్యక్షులు విష్ణుప్రీతంరెడ్డి మాట్లాడారు. డివిజన్ల వారీగా వార్డు కమిటీలను, బూతు కమిటీలు నియమించుకోవాలని కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుల విజయం కోసం కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా పార్టీలోకి మహ్మద్ అలీఖాన్(42వ డివిజన్), ఫరీదుద్దీన్‌ఖాన్(44), క్రాంతి(15), సునీల్‌కుమార్‌రెడ్డి (10) చేరారు. ఈ కార్యక్రమంలో నగర కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మధురెడ్డి, పీసీసీ ఉపాధ్యక్షులు బండి జకరయ్య, పీసీసీ ప్రధాన కార్యదర్శి అబ్దుల్ సత్తార్, పీసీసీ రాష్ట్ర కార్యదర్శి చీకటి చార్లెస్, పీసీసీ మైనార్టీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పఠాన్ మహ్మద్ అలీఖాన్, పీసీసీ డెలిగేట్ పొట్టిపాటి చంద్రశేఖర్‌రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు వెంకటరమణారెడ్డి, ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లెం విజయ భాస్కర్, ఆరీఫ్, సమాచార హక్కు చట్టం రాష్ట్ర చైర్మన్ కోటపాటి లక్ష్మయ్య కార్మిక విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులు చెప్పలి పుల్లయ్య, ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షులు మామిళ్ల, బాబు, మొహిద్దీన్‌ఖాన్, రహ్మతుల్లాఖాన్, ఇబ్రహీం, శ్రీనివాసులు, జిలాన్‌బాషా, అబ్దుల్ రసూల్, నాగరాణి, ఖాదర్‌ఖాన్, శ్యామలాదేవి, లావణ్య, సురేష్‌బాబు, కేశవరావు, సూర్యుడు, ప్రసాద్‌గౌడ్, ప్రసన్నకుమార్, తాజ్ అహ్మద్, పాలగిరి శివ, సాంబశివుడు, హబీబుల్లా, చంద్ర, హరిప్రసాద్, ఆనంద్‌కుమార్, శ్రీనివాసులు, రాము తదితరులు పాల్గొన్నారు.

## ఓం శాంతి నివాస్ నూతన సంవత్సర క్యాలెండరు ఆవిష్కరణ

కడప వైద్యవిభాగం, జనవరి 2, ప్రభాతవార్త



నూతన సంవత్సరంలో ప్రతి ఒక్కరూ సంతోషాలతో వారు అనుకున్న కోరికలను నెరవేరాలని బ్రహ్మకుమారి ఓం శాంతి ఈశ్వరి అక్కయ్య అన్నారు. శంకరాపురం వద్ద ఉన్న ఓం శాంతి నివాస్ నందు, ఓం శాంతి నూతన సంవత్సర క్యాలెండర్లు కడప టీడీపీ మాజజీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి అమీర్‌బాబు ఆవిష్కరించారు. అనంతరం కేక్ కటింగ్ చేసి అక్కయ్యలకు అందజేశారు. మన శరీరం ఎంతో ఒత్తిడికి ఉన్నప్పుడు ఓం శాంతి నివాస్‌కు విచ్చేసి ఇక్కడ ద్యానం చేస్తే మనసు ఎంతో ప్రశాంతంగా ఉంటుందని ఆయన అన్నారు. ఈ కార్య క్రమంలో రాయల్ కరీం సేవా సమితి, అధినేత షేక్ నాయక్ కరీముల్లా, ఓం శాంతి బ్రహ్మకుమారి అక్కయ్యలు తదితరులు పాల్గొన్నారు.

## మద్యం సీసాలు స్వాధీనం

సింహాద్రిపురం, జనవరి 2, ప్రభాతవార్త



సింహాద్రిపురం మండలంలోని బలపనూరు మెయిన్‌రోడ్డులో ఓ వ్యక్తి నుండి 8మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై రోషన్ తెలిపారు. ఈ వ్యక్తి సంచిలో మద్యం సీసాలను ఉంచుకుని ప్రభుత్వం నిర్దేశించిన ధర కంటే ఎక్కువ ధరలకు అమ్ముతున్నట్లు తమకు సమాచారం అందిందన్నారు. దీంతో సిబ్బందితో కలిసి అక్కడ నిఘా ఉంచి అతనిని అదుపులోకి తీసుకున్నామని తెలిపారు.

## గర్భిణులకు అన్నదానం ఏర్పాటుకు చర్యలు

కొండాపురం, జనవరి 2, ప్రభాతవార్త



కొండాపురం ప్రభుత్వ వైద్య శాలలో ప్రతినెలా గర్భవతులకు పరీక్షలు నిర్వ హించే సమయంలో అన్నదానం ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నట్లు రెడ్డి కమ్యూనిటీ డెవలప్‌మెంట్ సొసైటి సభ్యులు తెలిపారు. ఈ మేరకు మంగళ వారం వైద్యురాలు సుజాతను కలిసి వారు మాట్లాడారు. గర్భిణులకు పరీక్షలు నిర్వ హించే రోజు వారితో పాటు సిబ్బందికి భోజన ఏర్పాటు చేసేందుకు అనుమతిం చాలని కోరారు.

## అధికారికి శుభాకాంక్షలు తెలిపేందుకు వెళ్లిన ఎస్టియు సంఘానికి చుక్కెదురు!

రాజంపేట జనవరి 2 ప్రభాతవార్త:



మండల స్థాయి అధికారికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపేందుకు ఓబులవారిపల్లె మండలం ఎస్టియు నాయకులు తెలిసింది. వివరాల్లోకి వెళితే జనవరి 2024 ఆంగ్ల దినం సందర్భంగా దేశవ్యాప్తంగా అన్ని శాఖల అధికారులు,. అనధికారులు, రాజకీయ ప్రముఖులు, పెద్దలను వారి క్రింద స్థాయి వారు గౌరవప్రదంగా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి వారి నుంచి ఆశీర్వాదాలు తీసుకోవడం గత కొన్నేళ్లుగా ఆనవాయితీగా ఉంది. అయితే దీనికి వ్యతిరేకులు కాని, పగస్తులు కానీ, వెళ్లి శుభాకాంక్షలు తెలిపితే అటువంటివారు కూడా మానవతా దృక్పథంతో దాన్ని స్వీకరించి వారిని ఆశీర్వదించడం సర్వసాధారణం. అయితే జనవరి మొదటి దినమున శుభాకాంక్షలు తెలిపేందుకు వెళ్లిన ఎస్టియు సంఘానికి ఆ అధికారి అందుబాటులో లేదని తెలిసింది. అయి నప్పటికీ కాపు కాసి జనవరి రెండున ఉపాధ్యాయ సంఘం మండల అధ్యక్షుడు సుబ్రహ్మణ్యం. రామ మునిరెడ్డి. సోమశేఖర్ వీరితోపాటు జిల్లా నాయకులు సుబ్బరాయుడు, బాలసుబ్రహ్మణ్యం, నాగేంద్ర, వెంకటరాజులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపేందుకు పూలమాలలను, శాలువాలు, డైరీలు, క్యాలెండర్. బొకేలతో మండల విద్యాశాఖ అధికారి వీరందరిని చూసి సన్మానాన్ని తిరస్కర్చిఇ వారిని కాదని వెళ్ళిపోయినట్లు వెళ్లిపోయింది. అయినప్పటికీని వారు బండ పడుతూ వెంటపడి ఆమెతో పాటు వెళ్లినట్లు తెలిసింది. పక్కనే ఉన్న సంజీవ నగర్ ప్రాథమిక పాఠశాలకు వెళ్లినట్లు తెలిసింది. సంఘం సభ్యులు ఎలాగైనా అధికారిని సన్మానించాలని ఉద్దేశంతో ఈ పాఠశాలకు వెళ్లినప్పటికీ తిరస్కరిం చినట్టు తెలిసింది. ఈ సందర్భంగా చేసేదేమీ లేక ఎస్టియు నాయకులు వెనుతిరిగి వారి ఆవేదనను వెటిబుచ్చారు. జిల్లా సభ్యుడు సుబ్బరాయుడు మాట్లాడుతూ సన్మానించేందుకు సంఘ సభ్యులు వెంటపడి వెళ్లినా ఆ అధికారి మనసు చలించ లేదని మండలంలో ఉన్న ఏకైక ఎస్టియు సంఘాన్ని తిరస్కరించడం అత్యంత దారుణంగా ఉన్నదని మా భంగపాటును ప్రక్క పాఠశాలల్లో ఉన్న ఉపాధ్యాయులు, పిల్లలు ఆ ప్రాంత ప్రజలు కూడా చూసి ఆశ్చర్య పోయారని, దీంతో సంఘ సభ్యులుగా తలదించుకునే పరిస్థితి వచ్చిందని చివరకు చేసేదేమీ లేక ఇరిగి ఎంఈఓ కార్యాలయానికి వచ్చి అదనపు ఎంఈఓ కు సన్మానం చేసి వెను తిరిగామని ఆయన ఆవేదన వెలుబుచ్చారు.

## పశువైద్యులు లేక పశువులు విలవిల

### గుర్రప్పగారిపల్లెలో వింత రోగంతో కోడెదూడ మృతి

వీరబల్లి, జనవరి02, ప్రభాత వార్త :



మండల కేంద్రం అయిన వీరబల్లిలో పశువైద్యులు లేక పశువులు విలవిలలాడుతున్నాయి, మండల కేంద్రం అయినప్పటికీ ఇంచార్జుల తోనే సమయం కొనసాగిస్తుం డడంతో ఏదైనా పశువులకు వ్యాధులు సంభవిస్తే చూసే వారు లేరని ఆయా గ్రామాల పశువుల కాపరులు పేర్కొంటున్నారు. గ్రామాల్లో పశువులకు వ్యాధులు సంభవిస్తే ఇంచార్జులకు చరవాణి ద్వారా సమాచారం ఇచ్చినా వారు వచ్చి చికిత్స చేసే సమయానికి విలువైన పశువులను కోల్పోవలసి వస్తుందని వారు ఆవేధన వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని గుర్రప్పగారిపల్లె పంచా యితీలో సోమరవారం బొబ్బలతో సమయానికి చికిత్సలు అందక విలువైన కోడెదూడ మృతి చెందిందని గుర్రప్పగారిపల్లె పశువుల రైతు శివరామ పేర్కొ న్నారు. చికిత్సల కోసం వేచి సూచినా లాభం లేకపోయిందని ఆవేధన వ్యక్తం చేశారు. మండల కేంద్రం అయిన వీరబల్లిలోని పశువైద్యశాలలో రెగ్యులర్ వైద్యులు ఉంటే పశువులకు చికిత్సలు అందేవని పశువుల కాపర్లు పేర్కొన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు చర్యలు తీసుకొని మండల కేంద్రం అయిన వీరబల్లిలో పశువైద్యాధికారిని నియమించి పశువులను కాపాడాలని వారు తెలిపారు.

## నేడు సాధికారిక దినోత్సవం

రైల్వేకోడూరు రూరల్, జనవరి 2 ప్రభాతవార్త

రైల్వేకోడూరు పట్టణంలో బుధవారం సాధికారిక దినోత్సవ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన కొల్లం గంగిరెడ్డి, పంజం సుకుమార్‌రెడ్డి, రామిరెడ్డి ధ్వజారెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు శ్రీకారం చుట్టినట్లు ఆయన తెలిపారు. ముఖ్యంగా వేలాది మంది వైసిపి కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు శ్రీకారం చుట్టినట్లు ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు తెలిపారు.

## పారిశుద్ధ్య కార్మికులకు బియ్యం పంపిణీ చేసిన జగన్‌రాజు

రాజంపేట అర్బన్, జనవరి 2 ప్రభాతవార్త



గత 8 రోజులుగా సమస్యల పరిష్కారం కోసం సమ్మె చేస్తున్న రాజంపేట మున్సిపల్ కార్మికులకు తెలుగుదేశంపార్టీ జిల్లా అధ్యక్షులు చమర్తి జగన్‌మోహన్ రాజు మంగళ వారం ఒక్కొక్కరికి 25 కిలోల బస్తాను అందజేశారు. 92 మంది పారిశుద్ధ్య కార్మికులకు బియ్యంతో పాటు టీషర్టులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికుల సంక్షేమమే తెలుగుదేశంపార్టీ ఉద్దేశ్య మన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు కోవూరు సుబ్రమణ్యంనాయుడు, సతీష్‌రాజు, సూర్య, సుబ్బరాజు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు అందజేసిన ఎమ్మెల్యే

మైదుకూరు జనవరి 2, ప్రభాత వార్త



ముఖ్యమంత్రి సహాయనిధి క్రింద మంజూరైన 3లక్షల 50వేల రూపాయల చెక్కును ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి చేతుల మీద మైదుకూరు 5వ వార్డుకు చెందిన సైయ్యద్ మహమ్మద్ గౌస్ తండ్రికి మంగ్లవారం ఎమ్మెల్యే కార్యాలయం లో అందజేశారు, ముఖ్యమంత్రి సహాయనిధి పేద ప్రజలకు ఒక పెద్ద వరమని అన్నారు, ఈ కార్యాక్రమంలో 5వ వార్డు సభ్యులు, మాధవరాయ దేవస్థానం మాజీ చైర్మెన్ సుబ్బరాయుడు, సూరిశెట్టి ప్రసాద్, క్రిష్ణాపురం ఇంచార్జీ రఘురామయ్య పాల్గొన్నారు.

## వ్యాసరచన పోటీలలో జేఎన్‌టీయూ విద్యార్థిని ప్రతిభ

పులివెందుల రూరల్, జనవరి 2, ప్రభాతవార్త



జిల్లాస్థాయి వ్యాసరచన పోటీలలో పులివెందుల జేఎన్‌టీయూ ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థిని వీరజ్యోతి మొదటి బహుమతి సాధించినట్లు ప్రిన్సిపల్ ప్రొఫెసర్ ఆర్.రమణారెడ్డిలు తెలిపారు. మానవత్వమును పెంపొందించు విద్య ఆవిష్కృత అనే అంశం మీద మొదటి బహుమతి సాధించింది. ప్రొఫెసర్ శేష మహేశ్వరమ్మ, వైస్ ప్రిన్సిపల్ సూర్యనారాయణరెడ్డి, ఈసీఈ విభాగాధిపతి డాక్టర్ షేక్‌తాజ్ మహబూబ్, తదితరులు అభినందించారు.

## ఎస్టియు జిల్లా ఆర్థిక కార్యదర్శికి సన్మానం

మైదుకూరు జనవరి 2, ప్రభాత వార్త



ఎస్టియు ఆర్థిక కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికైన మైదుకూరు నివాసి ఉపాధ్యాయుడు గోశెట్టి రామమోహన్‌ను మేధా డిపెన్సు అకాడమి నందు ఘనంగా సన్మానించి అభినందనలు తెలియజేశారు, ఈ సంధర్బంగా ఎస్టియు ఉపాధ్యాయులు వక్తలు మాట్లాడుతూ ఎస్టియు ఉపాధ్యాయసంఘంలో ఆర్థిక కార్యదర్శిగా చిన్నతనంలో ఉన్నతస్థానానికి ఎదగడం సంతోషదాయకమన్నారు. ఉపా ధ్యాయ సమస్యల పరిష్కారానికి కృషి చెస్తూ అందరిని కలుపుకోని సంఘాన్ని బలోపేతం చెయాలనికోరారు. జిల్లాలోని మైదుకూరులో ఎస్టియు అత్యంత బలంగా రెండు వందల పైబడి సభ్యత్వాలు కలిగి ఉండటం సంతోషం అన్నారు. భవిష్యత్తులో మరింత ఉన్నత స్థానానికి ఎదగాలని ఉపాధ్యాయులు అకాంక్షించారు. అనంతరం కాత్వ రాష్ట్ర రాష్ట్ర నాయకులు చేన్నంశెట్టి నరసింహులు ఆధ్వర్యంలో పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు, ఈ కార్యక్రమంలో కాత్వ గౌరవ అధ్యక్షులు నరసింహులు ,వెంకటరమణ, బండి సత్యం, పాలకొండయ్య, సురేష్ రాజు, ఎస్టియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## చేయి ఎత్తితే బస్సు ఆపాలి

మైదుకూరు రూరల్, జనవరి 02, ప్రభాతవార్త:



మైదుకూరు డిపోలో ఉన్న డ్రైవర్లు, అద్దె బస్సు డ్రైవర్లకు, కండక్టర్లకు, మైదుకూరు డిపో మేనేజరు కె.శ్రీనివాసరావు, మీడియాకు తెలియ జేస్తూ మైదుకూరు, పోరుమామిళ్ల, రోడ్డులో వచ్చు గ్రామాల విద్యార్థుల కోసం వివిధ స్టేజీల యందు విద్యార్థులకు బస్సులు ఆపడం లేదని తద్వారా స్కూల్ లకు, కాలేజీలకు ఆలస్యముగా వెళ్లడం జరుగుతుందని విద్యార్థులు ప్రయాణికులు జిల్లా కలెక్టర్ గారికి ఫిర్యాదులు వచ్చుచున్నాయని తెలిపారు. పల్లెవెలుగు బస్సు సిబ్బంది మార్గమధ్యలో ఉన్న విద్యార్థులు మరియు ప్రయాణికులు ఎవరైనా చెయ్యి ఎత్తితే తప్పనిసరిగా బస్సు ఆపి వారిని ఎక్కించుకోవలెను, బస్సు నందు ప్రయాణికులకు ఎక్కువ సంఖ్యలో ఉన్నను బస్సు ఆపవలెను, ఈ విధముగా విద్యార్థులకు గాని, ప్రయాణికులకు గాని బస్సులు ఆపని సిబ్బందిపై కఠినమైన క్రమశిక్షణ చర్యలు తీసు కోబడునని హెచ్చరించడమైనది. ఆయా మార్గముల యందు ఉన్న విద్యార్థులు ప్రయాణికులకు గాని ఎవరైనా బస్సులు ఆపకపోతే వెంటనే మైదుకూరు డిపో మేనేజన్ సెల్ నెంబర్.9959227581 తెలియజేసి ఫిర్యాదును సలహాలను తెలపగలరని తెలియజేశారు.

## కేంద్ర ప్రభుత్వం ద్వారా ప్రజలకుసంక్షేమ పథకాలు

### :మాజీ ఎమ్మెల్యే, బీజేపీ నాయకులు జయరాములు

బద్వేలు ,జనవరి 2 ప్రభాతవార్త



ప్రధానమంత్రి నరేంద్రమోదీ పేద, మధ్యతరగతి ప్రజలకోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ప్రజలకు బాసటగా నిలిచారని బీజేపీ సీనియర్ నాయకులు, మాజీ ఎమ్మెల్యే జయరాములు అన్నారు. కాశినాయన మండలం సావిశెట్టిపల్లె పంచాయతీలో వికసిత్ భారత్ సంకల్ప్ యాత్రను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 10 సంవత్సరాలలో పేదలకు ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి పేదలకు బాసటగా నిలిచారన్నారు. అయితే కేంద్రం ప్రవేశపెట్టిన పథకాలను రాష్ట్ర ప్రభుత్వం తుంగలో తొక్కి సొంతడబ్బా కొట్టుకుంటూ నాయకులు ఆనందం వ్యక్తంచేస్తున్నారు తప్ప పథకాలన్ని కేంద్రానివే అని నిధులు కూడా కేంద్రం నుంచి రాష్ట్రానికి వేలకోట్ల నిధులు వస్తున్నాయన్నారు. ఇది నిరంతరాయంగా జరిగేప్రక్రియ అని అయితే ఈసారి వికసిత్ భారత్ సంకల్ప్ యాత్ర ద్వారా అభివృద్ధి గురించి ప్రజలకు తెలియజేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో కో కన్వీనర్ పండరి, తదితరులు పాల్గొన్నారు.

## మంత్రుల కమిటీల పేరుతో కాలయాపన తగదు

బద్వేలు రూరల్ ,జనవరి 2 ప్రభాతవార్త



మున్సిపల్ కార్మికుల సమస్యలపై మంత్రుల కమిటీల పేరుతో కాల యాపన చేయడం తగదని ఆవాజ్ జిల్లా అధ్యక్షులు చాంద్ బాష, కార్యదర్శి షేక్ మస్తాన్, పట్టణ అధ్యక్షులు ఎస్.ఏ. సత్తార్, పట్టణ నాయకులు కె.బి. రసూల్, నాగూర్‌లు కార్మికుల శిబిరాన్ని సందర్శించి తమ సంపూర్ణ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికులతో పెట్టుకున్న ఏ ప్రభుత్వాలు మనుగడ సాగించలేవని, మున్సిపల కార్మికుల హామీలు అమలు చేయాలని కోరుతూ చేస్తున్న సమ్మె 8వ రోజులో భాగంగా మంగళవారం కార్మికులు ఆకులు కట్టుకుని నిరసన తెలిపారు. కార్మికుల సమ్మెను సకాలంలో పరిష్కరించకపోగా ప్రభుత్వం రెచ్చగొట్టే చర్యలకు పాల్పడడం శోచనీయమని , సమ్మెవలన ప్రజలకు కలిగే అసౌకర్యానికి ప్రభుత్వమే బాధ్యత వహించాలన్నారు. ఒకపైపు కరోనా విస్తరిస్తోందని, ప్రజారోగ్యం క్షీణిస్తున్న నేపథ్యంలో పట్టణాలు మురికి కంపు కొడుతూ డ్రైనేజీలు పొంగిపొర్లుతున్నా ప్రభుత్వానికి చలనం లేదన్నారు. కార్మికుల పై తప్పులు వేసి ప్రభుత్వం తప్పించుకోవాలని చూస్తోందన్నారు. ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ఆందోళన ఉధృతం చేస్తామన్నారు. ఇప్పటికైనా మంత్రుల చర్చలు సఫలీకృతం కావాలని వారు ఆకాంక్షించారు. లేనిపక్షంలో ఆందోళన ఉధృతం చేస్తామన్నారు. కార్యక్రమంలో డీవైఎఫ్ఐ జిల్లా అధ్య క్షులు చిన్ని, పట్టణ ఉపాధ్యక్షులు రమణారెడ్డి, షేక్ ఆదిల్, శ్యాం ప్రవీణ్, కార్యనిర్వాహక అధ్యక్షులు హరి, ఉపాధ్యక్షులు దేవమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య మహిళా మండలి అధ్యక్షురాలిగా దేవతి లలిత

బద్వేలు రూరల్, జనవరి 2 ప్రభాతవార్త :



శ్రీ ఆర్యవైశ్య మహిళా మం డలి అధ్యక్షురాలిగా దేవతి లలితను నూతన సంవత్సరం సందర్భంగా శ్రీ ఆర్యవైశ్య మహిళా మండలి స్టేట్ ఉపాధ్యక్షురాలు కొండపలి దేవి, సెక్రటరీ గంగిశెట్టి ధనలక్ష్మి కమిటి సభ్యుల ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఆర్యవైశ్య మహిలా మండలి అధ్యక్షురాలిగా నియమితులైన దేవతి లలిత మాట్లా డుతూ పట్టణంలోని నిరుపేద ఆర్యవైశ్యుల తవమంతు సహాయ సహకారాలు అందజేస్తూ పట్టణంలో ఆర్య వైశ్య మహిళా మండలి ఆధ్వర్యంలో జరిగే ప్రతి కార్యక్రమంలోని అందరినీ భాగస్వామ్యులను చేస్తూ నిరుపేద ఆర్యవైశ్యులకు చేయూత నిచ్చే లక్ష్యంతో కృషి చేస్తామన్నారు. తనను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం సంతోషకరమని వారు ఈ సందర్భంగా పలువురు మహిళా మండలి సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

## అంగన్వాడీలు దున్నపోతుకు వినతిపత్రం

చిన్నమండెం, జనవరి 2(ప్రభాతవార్త):



అంగన్వాడీల సమ్మె 27వ రోజుకు చేరుకుంది. అందులో భాగంగా రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మంగళవారం అంగన్వాడీలు దున్నపోతుకు సమస్యలతో కూడిన వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం సమస్యలు పరిష్కరించే వరకు సమ్మె ఆగదన్నారు. వెంటనే తమ న్యాయపరమైన సమస్యలను పరిష్కరించి తమను ఆదుకోవాలని వారు ప్రభుత్వాన్ని కోరారు.

## మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని కలిసిన గంగిరెడ్డి



బద్వేలు రూరల్, జనవరి 2 ప్రభాతవార్త

నూతన సంవత్సరం సందర్భంగా రాష్ట్రవిద్యుత్, అటవి, భూగర్భ గనుల శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని బద్వేలు వైఎస్సార్ సీపీ నాయకులు పోతిరెడ్డి గంగిరెడ్డి తిరుపతిలోని ఆయన స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి శాలువా కప్పి, స్వీట్ బాక్స్ అందజేసి వారికి నూతన సంవత్సర శుభాకంక్షలుతెలిపారు. బద్వేలు ప్రాంతంలో నెలకొన్న విద్యుత్ సమస్యలను పరిష్కరించేలా కృషిచేయాలని కోరారు. మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పలువురిని ప్రేమ ఆప్యాయతగా పలకరిస్తూ ప్రజలకు మెరుగైన సేవలందించేవిధంగా కృషిచేస్తామని ఎక్కడైనా రైతులకు సంబంధించి విద్యుత్ సమస్యలను ఏవైనా ఉంటే తనదృష్టికి తెలియజేవచ్చన్నారు. వీరివెంట వినోద్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

ఆదిత్య రెడ్డిని కలిసిన పలువురు నాయకులు : వైఎస్సార్ సీపీ యువ నాయకులు దేవసాని ఆదిత్యరెడ్డిని మంగళవారం వైసీపీ సీనియర్ నాయకులు గాజులపల్లె కేశవరెడ్డితో పాటు పలువురు నాయకులు కలిసి శాలువాతో సత్కరించి న్యూ ఇయర్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆదిత్యరెడ్డి మాట్లాడుతూ ప్రజలందరూ ఈ నూతన సంవత్సరం సంతోషంగా ఉండాలని, ఇప్పటికే వైసీపీ ప్రభుత్వంలో అభివృద్ధి వెల్లువిరుస్తోందని, ఈ అభివృద్ధి ఇలాగే కొనసాగాలంటే మళ్లీ ముఖ్యమంత్రిగా జగన్‌ను గెలిపించు కోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. అనంతరం పలువురు వైసీపీ నాయ కులు ఆదిత్యరెడ్డి ని కలిసి శాలువ, పూలమాలలతో ఆదిత్యరెడ్డి ని సత్కరించారు.

## బద్వేలు ఎమ్మెల్యే అభ్యర్థిని అఖండ మెజార్టీతో గెలిపించాలి

పోరుమామిళ్ల, జనవరి 2 ప్రభాతవార్త



బద్వేలు ఎమ్మెల్యే అభ్యర్థిని అఖండ మెజార్టీతో గెలిపించాలని కడప పార్లమెంటు సభ్యులు వైఎస్. అవినాష్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళ వారం కాశినాయన మండలం, గంగనపల్లి ఎత్తిపోతల పథకం ప్రారం భించిన అనంతరం వైఎస్సార్ కా ంగ్రెస్ పార్టీ కడప జిల్లా అధ్యక్షుల, నగర మేయర్ సురేష్‌బాబు ,వ్యవసాయ సలహాదారు సంబటూరు ప్రసాద్‌రెడ్డిలు వైసీపీ నాయకులు నల్లేరు విశ్వనాథరెడ్డిని ఆయన స్వగృహంలో కలిసారు. దాదాపు గంటలకు పైగా జరిగిన ఈ సమావేశంలో బద్వేలు నియోజకవర్గ వైసీపీ స్థితిగతలపై, నియోజక వర్గంలో కనుమరుగవుతున్న రాజకీయ పరిణామాలు మరియు వైసీపీని ఎలా బలోపేతం చేయాలనే అంశాలపై చరి ంచడం జరిగింది.

## మాతా, శిశు సంరక్షణ రికార్డులు పంపిణీ

బ్రహ్మంగారిమఠం, జనవరి 2(ప్రభాతవార్త ):



తల్లి కడుపున బిడ్డ పడిన మొదలుకుని జన్మించిన తర్వాత కూడా ఏయే ఇంజక్షన్లు ఇచ్చారు. వారి పుట్టుపూర్వోత్తరాలు ఆర్‌సీహెచ్ (మాతా శిశు సంరక్షణ) రికార్డులో సంక్షిప్తమై ఉంటుందని ఈ రికార్డులను మీరు జాగ్రత్తగా ఉంచాల్సి ఉంటుందని డాక్టర్ సంపత్‌కుమార్ తెలిపారు. మంగళవారం బ్రహ్మంగారిమఠం ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో ఆశ డే నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏఎన్ఎంలకు, టీహెచ్ ఓలకు ఆర్‌సీహెచ్ రికార్డులను పంపిణీ చేశారు. ఈ రికార్డులను ఏఎన్ఎంలు, సీహెచ్‌ఓలు తల్లి, బిడ్డ సంరక్షణలో భాగంగా వారికి ఇచ్చే ఇంజక్షన్లు అయినా వారి స్థితి గతులను అన్ని రికార్డులో నమోదు చేయాల్సి ఉంటుందన్నారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్లు పుష్పరాజ్, ఎల్.వి. రమణమ్మ, హెల్త్ అసిస్టెంట్ మాధవనాయుడు, ల్యాబ్ టెక్నీషియన్ రమణ, ఏఎన్ఎంలు, సీహెచ్‌ఓ లు ఆశా వర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.

## హైవే రోడ్డును ఆక్రమిస్తున్న దుకాణాలు

### - చోద్యం చూస్తున్న అధికారులు

ఓబులవారిపల్లె, జనవరి 2, ప్రభాతవార్త



కడప-చెన్నై ప్రధాన రహదారి మంగంపేట హైవే రోడ్డును దుకాణాలు ఆక్రమిస్తున్నాయి. కొందరు లీజుకు తీసుకున్న యజమానులు ఇష్టారాజ్యంగా డీకేటీ భూములను లీజుకు తీసుకొని దుకాణాలకు సంబంధించిన రేకులషెడ్లు వేయించి హైవే రోడ్డు సైతం ఆక్రమిస్తున్నారని పలువురు వివరిస్తున్నారు. మరో పక్క డికేటీ కొంత భూమి రిజిస్ట్రేషన్ కొంత భూమి ఉండడంతో ముక్కవారిపల్లె సర్వే నంబరు 10.95లో ఉన్న భూమిని లీజుకు తీసుకొని ఏకంగా ఒక సిమెంటు ఇటుకల ఫ్యాక్టరీ నిర్మిస్తూ దుకాణాలు అధికంగా డీకేటీ భూముల్లో నిర్మిస్తూ వ్యాపారాలు సాగిస్తున్నారని ఆరోపణలున్నాయి. ఏది ఏమైనా కొంత మంది రెవెన్యూ అధికారులు ఆర్ఎంపీ అధికారులు పట్టీపట్టనట్లు వ్యవహరిస్తూ చోద్యం చూస్తున్నారని పలువురు విమర్శలు గుప్పిస్తున్నారు.

## డిప్యూటీ సీఎం, మేయర్, ఎమ్మెల్యేకు సన్మానం

కడప కార్పొరేషన్, జనవరి 2, ప్రభాతవార్త



బేడా బుడగ జంగం హక్కుల పోరాట సమితి జిల్లా నాయకులు వైసీపీ యువజన జిల్లా కార్యదర్శి పస్తం అంజి ఆధ్వర్యంలో ఉప ముఖ్య మంత్రి ఎస్.బి.అంజాద్ బాషా, కడప నగర మేయర్ సురేష్ బాబు, కమలాపురం ఎమ్మెల్యే రవీంద్రనాత్‌రెడ్డిని టీటీడీ బోర్డు సభ్యులు మాసీమబాబును నగర అధ్యక్షులు సుబ్బారెడ్డిలను కలిసి పూలే బొకేను అందించారు. వారికి శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పస్తం అంజి మాట్లాడుతూ కడప నగర ప్రజలకు వీరు చేసిన సేవలు మరువరానివని వీరి కృషి వలన నగర అభివృద్ధి చెందిందని వీరికి కొత్త సంవత్సరంలో ఆ దేవుడు ఆయురారోగ్యాలు ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో రాముడు, శేఖర్, ఆంజనేయులు, లక్ష్మయ్య పాల్గొన్నారు.

## అక్షరవాణి పుస్తకావిష్కరణ

రాయచోటి రూరల్, జనవరి 2, ప్రభాతవార్త



రాయచోటి డైట్ కళాశాల అధ్యాపక బృందం రచించిన అక్షర వాణి మాస పత్రిక పుస్తకావిష్కరణ కార్యక్రమం మంగళవారం కడప జిల్లా విద్యాశాఖాధికారి డైట్ కళాశాల ప్రిన్సిపల్ వై.రాఘవరెడ్డి చేతులు మీదుగా ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ అక్షర వాణి మాసపత్రికలో కడప జిల్లా అస్తిత్వం చరిత్ర, సంస్కృతి, సాహిత్య వైభవాన్ని అందరూ తెలుసుకోవడంతో పాటు ఉపాధ్యాయులు కాలం మారుతున్న సాంకేతిక, సృజనాత్మకత, మూల్యాంకనం, సృజనాత్మకత ఆలోచనలు పంచుకోవడానికి మాధ్యమంగా ఈ అక్షరవాణి పని చేస్తుందన్నారు. కార్యక్రమంలో ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ అజయ్‌కుమార్ డైట్ అధ్యాపకులు శివభాస్కర్, రెడ్డప్పరెడ్డి, శ్రీదేవి, జాఫర్, ఆనంద్, నాగరాజు, నాగేశ్వరరావు, రెడ్డయ్య తదితరులు పాల్గొన్నారు.

## 4న 10వేల మందికి పెన్షన్లు పంపిణీ

### మున్సిపల్ ఛైర్‌పర్సన్ మనూజారెడ్డి

**మదనపల్లె, జనవరి 2 ప్రభాతవార్త :**



మున్సిపాలిటి పరిధిలోని 35 వార్డుల్లో అర్హులైన 10వేల మందికి పెన్షన్లు 4న గురువారం పట్టణం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో పంపిణీ చేయనున్నట్లు మున్సిపల్ ఛైర్‌పర్సన్ మనూజారెడ్డి తెలిపారు. మంగళవారం ఆమె విలేకర్లతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పెంచిన కొత్తగా ఒకొక్కరికి రూ.3వేల పెన్షన్లు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. గతంలో రూ.2750లు పెన్షన్‌ను ఇచ్చేవారని ముఖ్యమంత్రి ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం జనవరి నెలనుంచి పెంచిన పెన్షన్లు ఇవ్వడం జరుగుతుందన్నారు. వృద్ధులు, వితంతలు, చేనేతలకు పెంచిన పెన్షన్లతో తృప్తి చెందనున్నట్లు తెలిపారు. గతంలో ఏ ప్రభుత్వం ఇవ్వని విధంగా దేశంలోనే రాష్ట్రంలో ముఖ్యమంత్రి పెన్షన్‌ను రూ.3వేలు ఇవ్వడం ఇదే ప్రథమం అన్నారు. వచ్చే ఎన్నికల్లో వైకాపాను ఆదరించి మళ్ళీ జగన్‌మోహన్‌రెడ్డిని గెలిపించాలన్నారు.

## అధికారంలోకి వచ్చేది టిడిపినే

### మాజీ ఎమ్మెల్యే షాజహాన్‌బాషా

**మదనపల్లె, జనవరి 2 ప్రభాతవార్త :**



వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని మాజీ ఎమ్మెల్యే షాజహాన్ బాషా తెలిపారు. మంగళవారం రూరల్ మండలంలోని చీకలుబైలు గ్రామంలో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామంలోని పలువురు యువకులు, మహిళలు ఆయన సమక్షంలో టిడిపిలో చేరారు. అనంతరం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ప్రభుత్వం చేపడుతున్న ప్రజావ్యతిరేక విధానాలే తెలుగుదేశం పార్టీని గెలిపిస్తాయన్నారు. ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు అధికారం చేపట్టడం జరుగుతుందన్నారు. గ్రామాల్లో తెలుగు దేశం పార్టీకి విశేష ఆదరణ లభిస్తోందన్నారు. జనసేన, తెలుగుదేశం పార్టీ సంయుక్తంగా వచ్చే ఎన్నికల్లో పోటీ చేయడం జరుగుతుందన్నారు. మదనపల్లె అసెంబ్లీ ఎన్నికల్లో పొత్తుగా ఉన్న ఏ పార్టీ అభ్యర్థికి టికెట్టు ఇచ్చినా గెలిపించి మళ్లీ ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడును చూడాలన్నారు. కార్యక్రమంలో గ్రామ నాయకులు అక్కులప్ప, జనసేన టిడిపికి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కమిషనర్‌చే ఏఐటియుసి క్యాలెండర్ ఆవిష్కరణ

**మదనపల్లె, జనవరి 2 ప్రభాతవార్త :**



మున్సిపల్ కమిషనర్ ప్రమీలచే ఏఐటియుసి అన్నమయ్య జిల్లా నూతన క్యాలెండర్‌ను మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ నూతన సంవత్సరం సందర్భంగా మున్సిపల్ కార్మికులు అందరూ అయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలన్నారు. మున్సిపాలిటి పరిధిలో కార్మికులకు ఎలాంటి సమస్యలు ఉన్నా వెంటనే పరిష్కరిస్తామన్నారు. కార్మికులు అందరూ ఐక్యంగా ఉండి విధులు సక్రమంగా నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు శ్రీనివాసులు, సురేష్‌కుమార్, సెక్రటరీ మస్తాన్, నాయ కులు సంజీవ్, గోపాల్, వరప్రసాద్, నాగరాజు పాల్గొన్నారు.

## ఆశా కార్యకర్తలకు పనిభారం తగ్గించాలి

### ఏఐటియుసి నాయకులు

**మదనపల్లె, జనవరి 2 ప్రభాతవార్త :**



ఆశా కార్యకర్తలకు పనిభారం తగ్గించి ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి కనీస వేతనం ఇవ్వాలని ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ, యూనియన్ అధ్యక్షురాలు ధనలక్ష్మి, తిరుమలలు డిమాండ్ చేశారు. మంగళవారం రాష్ట్ర సమితి పిలుపుమేరకు ఆశా కార్యకర్తల సమస్యలు పరిష్కరంచాలని దొంతివీధిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఆశావర్కర్లకు నెలకురూ.15వేలు గౌరవ వేతనం ఇవ్వాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు కల్పించి, సెలవులు మంజూరు చేయాలన్నారు. ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలన్నారు. ఆశావర్కర్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకురాళ్ళు కల్పన, లక్ష్మీభవాని, కుమారి, శోభారాణి, రేఖ, క్రిష్ణవేణి, పౌజియా, విమలాంజన పాల్గొన్నారు.

## చౌడేశ్వరి ఆలయానికి రూ.25లక్షలు వితరణ

**రామసముద్రం, జనవరి 2 ప్రభాతవార్త :**



మండల కేంద్రంలోని మండిగల్ లో వెలసిన పరాతన చౌడేశ్వరీదేవి ఆలయం మొహద్వారంకు కట్టుటకు శ్రీకారం చుట్టిన స్వాతంత్ర్య సమర యోదులు శ్రీనివాస గౌడు కుమారులు వెంకటాచలపతి గౌడు, సుబ్రమణ్యం గౌడ, రఘునాథ్‌గౌడ ఆధ్వర్యం లో నిర్మిస్తామని తెలిపారు. మహిమ గల చౌడేశ్వరి అమ్మవారి ముఖ ద్వారానికి రూ.25లక్షలు వితరణ చేశారు. ప్రతి ఏడాది జరిగే చౌడేశ్వరి జాతర ఘనంగా నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆవణి మాజీ ఛైర్మెన్ విజయ, ఆలయ అర్చకులు నాగభూషణచారి, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## ఆటో బోల్తా మహిళకు తీవ్ర గాయాలు

**రామసముద్రం, జనవరి 2 ప్రభాతవార్త :**



రామసముద్రం మండలం పెద్ద కురవ పల్లె పంచాయితీ తిరుమల రెడ్డిపల్లె సమీపంలో మారెమ్మ ఆలయం ఆర్ నడింపల్లి క్రాస్ వద్ద జంగాలపల్లె పంచాయతీకి చెందిన మహిళలు ఓంశక్తి మాల ధరించారు. పూజకుకావాల్సిన సామగ్రి తీసుకొని ఆటోలో వెలుతుండగా మారెమ్మ ఆలయం వద్ద నడింపల్లిరోడ్డు నుంచి వస్తున్న ద్విచక్రవాహనంను తప్పించబోయి అదుపుతప్పి ఆటోబోల్తా పడింది. ఇందులో ప్రయాణిస్తున్న ఓంశక్తి మాలధరించిన మహిళలు తీవ్ర గాయాలకు గురయ్యారు. వెంటనే ప్రథమ వైద్యచికిత్స కేంద్రానికి తరలించగా అక్కడ చికిత్స నిమిత్తం మెరుగైన వైద్యం కోసం మదనపల్లె జిల్లా ఆసుపత్రికి తరలించారు.

## నేడు జగనన్నకు చెబుదాం

**దువ్వూరు, జనవరి 2, ప్రభాతవార్త:**

స్థానిక తెలుగు గంగ బంగ్లాలోని సభాభవనంలో బుధవారం ఉదయం 9 గంటలకు జగనన్నకు చెబుదాం కార్యక్రమం నిర్వహిస్తున్నామని తహసీల్దారు రమాకుమారి తెలిపారు. మండలంలోని ప్రజలు, రైతులు తమ సమస్యలు తెలపాలని వాటి పరిష్కారం లభించేలా చర్యలు తీసుకుంటామన్నారు. జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టడం జరిగిందని కలెక్టరు, జిల్లా అధికారులు పాల్గొంటారని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## బ్యాంకుల వద్ద దళారుల బెడద

### ఇబ్బందులు పడుతున్న రైతులు

**ములకలచెరువు, జనవరి 2 ప్రభాతవార్త :**

ములకలచెరువు మండలంలోని పలు బ్యాంకుల వద్ద దళారుల బెడద ఎక్కువైంది. జిల్లాలోని పడమటి మండలాల్లో ఇదే పరిస్తితి నెలకొంది. మొలకలచెరువు, బి.కొత్తకోట, కురబలకోట తదితర ప్రాంతాల్లో రైతులను దళారులు పీడిస్తున్నారు. బ్యాంకుల వద్దకు క్రాప్‌లోన్ల రెన్యూవల్ కోసం వస్తున్న రైతులను దళారులు టార్గెట్ చేస్తూ సొమ్ము చేసుకొంటున్నారు. దీన్ని అదునుగా భావించిన దళారులు రూ.లక్షలకు ఒక్కరోజుకు రనూ.1500లు చొప్పున వసూలు చేస్తున్నారు. దీంతో రైతులు లబోదిబోమంటూ తమ గోడును వెళ్ళబొసుకొంటున్నారు. మొలకలచెరువులోని ఓ జాతీయ బ్యాంకు మినహా అన్ని బ్యాంకుల్లోనూ రెన్యూవల్ చేయలంటే మొత్తం డబ్బులు చెల్లించాల్సి ఉంది. దీంతో దళారులు ఆ బ్యాంకుల వద్ద మాత్రమే ఉదయం నుంచి సాయంత్రం వరకు కాపుకాచి రైతుల కోసం వేచిచూస్తున్నారు. బి.కొత్తకోటలోని పలు బ్యాంకుల్లో రుణాల కోసం మామూలు వసూలు చేస్తున్నట్లు సమాచారం ఉంది. జిల్లా అంతటా ఇదే పరిస్థితి ఏర్పడింది. లక్షకు రనూ.1500చొప్పున నెలకు సుమారు రైతుల వద్ద రూ.50 వేలు వసూలు చేస్తున్నారు. బ్యాంకుల వద్ద దళారుల వ్యవస్థ లేకుండా చూడాలని రైతులు కోరుతున్నారు.

## నేరాలు పూర్తిస్థాయిలో అరికట్టాలి : సిఐ

**ములకలచెరువు, జనవరి 2 ప్రభాతవార్త :**



ములకలచెరువు సర్కిల్ పరిధిలో నేరాలు పూర్తిస్థాయిలో అరికట్టాలని ములకలచెరువు సిఐ మధు సూచించారు. సర్కిల్ కార్యాలయంలో మంగళవారం సిఐ మధు తన పరిధిలోని నాలుగు మండలాల ఎస్ఐలతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా సిఐ మాట్లాడుతూ గ్రామాలలో అమాయక ప్రజలు అన్‌లైన్ మోసాలు, చీటింగ్‌లతో మోసపోతున్నారని, దొంగతనాలు, కోడి పందాలు, పేకాట నియంత్రించాలని గ్రామాలలో ప్రజలకు అవగాహన కల్పించి నేరాల నియంత్రణకు కృషి చేయాలని సిఐ ఎస్ఐలను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐలు గాయత్రి, రవీంద్ర, లోకేశ్వర్‌రెడ్డి, రామాంజనేయులు పాల్గొన్నారు.

## యూటిఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ

**ములకలచెరువు, జనవరి 2 ప్రభాతవార్త :**



నూతన సంవత్సరానికి సంబంధించిన యూటిఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరించారు. మంగళవారం స్థానిక జడ్పి హైస్కూల్ నందు ఎంఈఓలు వెంకటరణ, శంకరయ్య ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈఓ వెంకట రమణ మాట్లాడుతూ ప్రతి పాఠశాలలో ఈ ఏడాది విద్యార్థులు నమోదు పెంచాలని తెలిపారు. సమావేశంలో జిల్లా కార్యదర్శి ఆదినారాయణ, అధ్యక్షులు ఆనందరెడ్డి, రామచంద్ర, అధ్యక్షులు, సాయిలక్ష్మి, రవి, గంగులప్ప పాల్గొన్నారు.

## చంద్రబాబును ముఖ్యమంత్రిగా చేయడమే లక్ష్యం

### టిఎస్ఎన్‌వి మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షులు దొరస్వామినాయుడు

**కురబలకోట, జనవరి 2 ప్రభాతవార్త :**



చంద్రబాబునాయుడును ముఖ్య మంత్రిగా చేయడమే లక్ష్యమని టిడిపికి చెందిన టిఎస్ఎన్‌వి మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కట్టా దొర స్వామినాయుడు అన్నారు. మంగళవారం అంగళ్ళులో ఆయన స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో చంద్రబాబు నాయుడును సిఎం చేసేందుకు అహర్నిశలు కృషిచేస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా జనవరి 6,7,8 తేదీల్లో మదనపల్లెలో చేపడుతున్న హోమానికి చంద్రబాబునాయుడును ఆహ్వానించినట్లు ఆయన తెలిపారు. శ్రీదశ మహాఉద్యసమేత, మహారాజా శ్యామల చండీహోమాన్ని భారీ ఎత్తున శాస్త్రయోక్తంగా నిర్వహించడంతో పాటు అన్నదాన కార్యక్రమాన్ని కూడి నిర్వహిం చనున్నట్లు ఆయన తెలిపారు. హోమానికి అధిక సంఖ్యలో టిడిపి నాయకులు, కార్యకర్తలు తరలిరావాలని ఆయన కోరారు.

## జయహో బిసి సదస్సును జయప్రదం చేయాలి

**కురబలకోట, జనవరి 2 ప్రభాతవార్త :**



మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఈనెల 4న టిడిపి బిసి విభాగం రాష్ట్ర అధ్యక్షులు కొల్లు రవీంద్ర అధ్యక్షతన జయహో బిసి సదస్సును నిర్వహిస్తున్నట్లు బిసి నాయకులు చమర్తి జగన్ మోహన్ రాజు, పి.సురేంద్ర యాదవ్ తెలిపారు. అంగళ్ళులోని టిడిపి పార్టీ కార్యాలయంలో వారు మాట్లాడుతూ ఈ సదస్సు కు పార్టీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబునాయుడు ముఖ్య అతిధిగా హాజరవుతారని తెలిపారు. ఈసదస్సుకు రాజంపేట పార్లమెంటు పరిధిలోని నియోజకవర్గ, జిల్లా, మండల, గ్రామ బిసిల కమిటీల నాయకులు, ముఖ్య నాయకులు హాజరై విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు.

## చింతమాకులపల్లెలో ఆరోగ్య సురక్ష

**కురబలకోట, జనవరి 2 ప్రభాతవార్త :**



మండలంలోని చింతమాకుల పల్లెలో మంగళవారం ఆరోగ్య సురక్ష -2 కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిపి దస్తగిరి సాబ్ మాట్లాడుతూ గ్రామీణ ప్రజలు ఆరోగ్యవంతులుగా ఉండేందుకు ఈ కార్యక్రమాన్ని జగనన్న అన్ని గ్రామాల్లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆ గ్రామంలో హెల్త్ క్యాంపు ను వైద్యాధికారి శ్రీధర్, క్రిస్టల్‌దాస్, తేజశ్వనిలు నిర్వహించారు. ఈ క్యాంపులో 294మందిని పరీక్షించి మందులను పంపిణీ చేశారు. ఇందులో గుండెకు సంబంధించి ముగ్గురు, కంటికి ఒకరికి పరీక్షల నిమిత్తం స్విమ్స్‌కు రెఫర్ చేసినట్లు వైద్యాధికారులు తెలిపారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక ఆహ్వానితులు చంద్రశేఖర్‌రెడ్డి, ఎంపిడిఓ దిలీప్‌కుమార్, ఈఓఆర్‌డి అబ్దుల్ షూకూర్, వక్ఫ్‌బోర్డు డైరెక్టర్ ఫజురుల్లా, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కోర్టు విధులను బహిష్కరించిన న్యాయవాదులు

**కడప లీగల్, జనవరి 2, ప్రభాతవార్త**

జిల్లా కోర్టు ఆవరణలో విధులు నిర్వహిస్తున్న న్యాయవాదులు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన ఏపీల్యాండ్ టైటింగ్ యాక్ట్-2023 రద్దు పరచాలంటూ విధులను బహిష్కరించారు. ఇటీవల కడప న్యాయవాదుల సంఘం ఆధ్వర్యంలో జరిగిన అత్యవసర సమీక్షా సమావేశంలో ఈనెల 12వ తేదీ వరకు న్యాయవాదులు విధులను బహిష్కరించి నిరసన వ్యక్తం చేయాలని పిలుపునిచ్చారు. ఈ పిలుపు మేరకు జిల్లా కోర్టు ఆవరణలో ఉన్న వివిధ కోర్టుల లో విధులు నిర్వహిస్తున్న న్యాయవాదులు స్వచ్ఛందంగా విధులను బహిష్కరించారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన ఏపీ ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దుకు నిర్ణయం తీసుకునే వరకు పలు రకాలుగా నిరసనలు వ్యక్తం చేయనున్నారు. ఈ న్యాయవాదుల నిరసన కార్యక్రమంలో పలువురు సీనియర్, జూనియర్ మహిళా న్యాయవాదులు విధులను బహిష్కరించారు.

## మా డబ్బు కోసం పోరాటం చేయాలా?

**కెవీపల్లె, జనవరి 2 ప్రభాతవార్త**



మేము దాచుకున్న డబ్బుల కోసం మేము పోరాటం చేయాలా అని అన్నమయ్య జిల్లా యూటీఎఫ్ కోశాధికారి బి.చంద్రశేఖర్ అన్నారు. మంగళవారం కేవీపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో యూటీఎఫ్ డెయిరీ,క్యాలండర్‌ను ఎంపీలు రెడ్డి భాసా, సుబ్రమన్యం రెడ్డి, ప్రధానోపాధ్యాయుడు వైవీ రమనలు ఆవిస్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒకటోతేదీ జీతాల కోసం పోరాటాల చేసే స్థాయికి నేటి పాలకులు ఉద్యోగ, ఉపాధ్యాయులను తీసుకు వచ్చారని ఆవేదన వ్యక్తం చేశారు. సకాలంలో జీతాలురాక బ్యాంకుల్లో తీసుకున్న లోన్లుకు ఈఎంఐలు కట్టలేక బ్యాంకులవారి నుంచి పదేపదే పోన్లు రావడం వలన మానసిక వేదనకు గురి అవు తున్నామని చెప్పారు. ఇంటి అద్దె పాల బిల్లులు, కరంటుబిల్లులు,పేపరు బిల్లులు సకాలంలో చెల్లించలేక వారిదగ్గర మాట పడే పరిస్థితి లో ఉదో ్యగులు ఉన్నారని చెప్పారు. నేడు భవిస్యత్తు తరాల కోసం దాచుకున్నటువంటి పీఎఫ్ డబ్బులలోన్లు ఇంతవరకు చెల్లించలేదు, డీఎలకు సంబందించిన బకాలయిలు కానీ పీఆర్సీ సంబందించిన అరియర్సు కాని ఇంత వరకు చెల్లించలేదన్నారు. ప్రభుత్వంపైన తమకు ఎటువంటి వ్యతిరేకత లేదు కానీ వారు అనుసరించే విదానాలు సక్రమంగా లేవన్నారు. రేపు అన్ని జిల్లా కేంద్రాలలో జరిగే 12 గంటల దర్నా పోరాటంలో ప్రతి ఒక్కరు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్య క్రమంలో మండల గౌరవాధ్యక్షుడు విజయ కుమార్‌రెడ్డి, అధ్యక్ష ప్రధానకార్య దర్శులు వెంకటరమణ, అనిరుద్రయ్య, సీపీఎస్ కన్వీనరు రమేష్‌రెడ్డి, చంద్ర య్య, మదనమోహన్‌రెడ్డి, మురళి,పీరయ్య, అన్నయ్య, రెడ్డెప్ప పాల్గొన్నారు.

## పేదల పక్షపాతి సీఎం వైఎస్ జగన్

**పీలేరు, జనవరి 2 ప్రబాతవార్త**



రాష్ట్రంలోని పేదల పక్షపాతి సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అని పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి అన్నారు. మంగళవారం ఆయన ఆధ్వర్యంలో పీలేరు లోని కడప రోడ్డు, ఫైర్‌స్టేషన్‌వీధి, కావలిపల్లె ఎలిమెంటరీ స్కూలు రోడ్డు, ఎల్లమంద క్రాసులలో గడప గడపకి మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ప్రజలతో సమస్యలు అడిగి తెలుసు కున్నారు. ప్రజల నుంచి సమస్యలపై వినతులు స్వీకరించారు. కార్య క్రమంలో మాజీ ఎమ్మెల్యే జీవీ శ్రీనాథరెడ్డి,ఎంపీపీ సతీష్‌రెడ్డి,సర్పంచి జీనత్ షఫి, వైకాపా యువ నాయకులు జీవీ రాకేస్‌రెడ్డి, ముస్లిం మైనారిటీజనరల్ సెక్ర టరీ హుమయూన్, వైకాపా ప్రధానకార్యదర్శి గుర్రం సురేందరరెడ్డి, జావీద్, ఎంపీ పీఆర్ఓ ఉదయ , పశ్చిమ రాయలసీమ ఉమ్మడి జిల్లాల జోనల్ మహిళా ఇన్‌చార్జి మహిత ఆనంద్, సునీల్‌రెడ్డి, ఏపీ టూరిజం సభ్యుడు సాకీర్, ఈఓ ప్రసాద్‌రెడ్డి, శానిటరీ ఇనస్పక్టరు రవి, హౌసి ఏఈ బాలు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

## అమ్మవారిని దర్శించుక్ను భూపేష్‌రెడ్డి

**జమ్మమడుగు, జనవరి 2, ప్రభాతవార్త**



మైలవరం మండలం నక్కొనిపల్లె పంచాయతీ పరిధిలోని బుచ్చం పల్లె గ్రామంలో అంకాలమ్మ తిరునాళ్ల సందర్భంగా జమ్మలమడుగు తెదేపా ఎమ్మెల్యే అభ్యర్థి భూపేష్ సుబ్బరామిరెడ్డి అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అమ్మవారి ఆశీస్సులతో నియోజకవర్గ ప్రజలు ఆనందంగా జీవించాలని కోరుకున్నారు. కార్యక్రమంలో జమ్మలమడుగు తెదేపా మండల అధ్యక్షుడు నాగేశ్వరరెడ్డి, కొండయ్య యాదవ్, దేవగుడి యూత్, పాపిరెడ్డి, రామస్వామి, వరుణ్, లక్ష్మణ్ నాయక్, రామయ్య, లింబు నాయక్, రామయ్య నాయక్, కాటమయ్య నాయక్, రాజు నాయక్, తిరుమల రెడ్డి, భాస్కర్‌రెడ్డి, మహేశ్వర్‌రెడ్డి, బ్రహ్మానందరెడ్డి, సునీల్‌కుమార్‌రెడ్డి, భూపాల్ రెడ్డి, లక్ష్మిరెడ్డి, శివారెడ్డి, సునీల్ కుమార్‌రెడ్డి, భూపాల్‌రెడ్డి, లక్ష్మిరెడ్డి, శివారెడ్డి, తిరుమలరెడ్డి, పక్కిరా, దస్తగిరి, నారపురెడ్డి, శ్రీనివాసులు, మల్లి, కె.లక్షుమయ్య, తెదేపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## దున్నపోతుకు వినతి పత్రం ఇచ్చిన అంగన్‌వాడీలు

**లక్కిరెడ్డిపల్లె, జనవరి 2, ప్రభాతవార్త**



తమ న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని అంగన్‌వాడీలు 22 రోజులుగా వివిధ రూపాల్లో స్థానిక ఐసీడీఎస్ ప్రాజెక్టు కార్యాలయం వద్ద సమెమ చేస్తున్న విషయం తెలిసిందే. 22వ రోజు సమ్మెలో భాగంగా దున్నపోతుకు వినతిపత్రం అందించి వినూత్నంగా నిరసన తెలిపారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ యూని యన్ నాయకురాలు సుకుమారి, ప్రభావతి, ఓబులమ్మలు మాట్లాడుతూ పెరిగిన ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వం దిగి వచ్చే వరకు సమ్మె కొనసాగుతుందని స్పష్టం చేశారు. సమ్మెను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కనీస వేతనం రూ.26వేలు, గ్రాడ్యుటీ, పీఎఫ్ అందించడంతో పాటు ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో అంగన్‌వాడీలు, నాయకులు, కార్యకర్తలు నాగమణి, రుక్మిణి, శారద, అంగన్‌వాడీ కార్యకర్తలు, హెల్పర్లు తదితరులు పాల్గొన్నారు.

## 2024లోనూ మోదీనే ప్రధానమంత్రి

**రామాపురం, జనవరి 2, ప్రభాతవార్త**



కేంద్రంలో 2024లో మళ్లీ బీజేపీ ప్రభుత్వం వస్తుందని నరేంద్ర మోదీ ప్రధాన మంత్రి అవుతారని అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు సాయిలోకేష్ అన్నారు. మండలంలోని గువ్వల చెరువులో మంగళవారం సాయంత్రం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాయచోటి నియోజకవర్గం చాలా వెనకబడిన ప్రాంతమని అక్కడ యువతకు పారిశ్రామికాభివృద్ధి లేకపోవడం రైతులు పంటలు సాగు చేసుకునేందుకు సకాలంలో వర్షాలు పడకపోవడంతో రైతులు చాలా నష్టపోతున్నారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో యువతకు ఉపాధి కల్పనల జరిగే విధంగా చిన్న చిన్న పరిశ్రమలను ఏర్పాటుకు కృషి చేస్తా మన్నా రు. విక్షిత్ భారత్ సంకల్ప యాత్రలో భాగంగా అర్హులైన మమిళలకు ఉచితంగా గ్యాస్ కనెక్షన్లు ఇవ్వడం జరిగిందన్నారు. దేశంలోనే అతి పెద్ద ఇన్సూరెన్స్ పథ కాన్ని పీఎంజేవై జీవనజ్యోతి బీమా ఆవాస యోజన బీమా సురక్ష బీమా యోజన పథకాలను కేంద్ర ప్రభుత్వం అందిస్తుందన్నారు. మండలంలో వంద ఎకరాలు ప్రభుత్వ భూమి కేటాయిస్తే కేంద్ర క్రీడామంత్రి దృష్టికి తీసుకెళ్లి స్టేడియాన్ని క్రీడలకు ఏర్పాటు చేస్తామన్నారు. ఈ స్టేడియంలో క్రీడలతో పాటు సివిల్ కోచిం గ్, బ్యాంక్ కోచింగ్ పోలంపేట, ఒలంపిక్ క్రీడలకు శిక్షణ ఏర్పాటు చేసే విధంగా కృషి చేస్తామన్నారు. కరువు పరిస్థితుల కారణంగా ఈ ప్రాంతంలో ఉపాధి కూలీలకు ఉపాధి లేక ఇబ్బందులు పడుతున్నారని జీవనోపాధి జరగడమే కష్టంగా ఉందని ఉపాధిలో ప్రతి కుటుంబానికి వంద రోజులు పెంచి 150 రోజులకు ఉపాధి కల్పించే విధంగా చర్యలు చేపడతామన్నారు. ఆయుష్మాన్ భారత్ పథకం కింద రూ.5లక్షల వరకు ప్రతి కుటుంబానికి ఉచితంగా బీమా యోజన కల్పిస్తోందన్నారు. పక్కా గృహాలు నిర్మించుకొనేందుకు రూ.1.80లక్షలు కేంద్ర ప్రభుత్వం ఒక ఇంటికి ఇస్తూ ఉంటే రాష్ట్ర ప్రభుత్వం తాను ఇచ్చినట్లుగా గొప్పలు చెప్పుకుంటుందన్నారు. ఏపీలో 50శాతం గృహ నిర్మాణాలు పూర్తి చేశారని బబీజేపీ ఽకేంద్ర పాలిత రాష్ట్రాల్లో 90% గృహాలు పూర్తి చేశారన్నారు. ఏపీలో మాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర మైనార్టీ మోర్చా ఉపాధ్యక్షుడు అహ్మద్ పాల్గొన్నారు.

## పంచాయతీరాజ్ రాష్ట్ర స్థాయి సమావేశం విజయవంతం చేయాలి

### – రాష్ట్ర సర్పంచుల సంఘం కార్యదర్శి రెడ్డిరామ్

**కలికిరి, జనవరి 2, ప్రభాతవార్త:**



విజయవాడలో ఈనెల 3వ తేదీ బుధవారం జరగనున్న పంచాయతీ రాజ్ రాష్ట్ర స్థాయి సభను విజయవంతం చేయాలని రాష్ట్ర సర్పంచుల సంఘం సంయుక్త కార్యదర్శి ఎ.రెడ్డిరామ్ పిలుపు నిచ్చారు. బుధవారం తాడేపల్లెలోని సి.కె.కన్వెన్షన్ హాలులో రాష్ట్ర స్థాయి సమావేశం రాష్ట్ర పంచాయతీ చాంబర్ అధ్యక్షులు వై.వి.రాజేంద్రప్రసాద్ అధ్యక్షతన జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమా నికి రాష్ట్ర సర్పంచుల సంఘం అధ్యక్షురాలు లక్ష్మి, పంచాయతీ చాంబర్ ఉపాధ్య క్షులు సింగంశెట్టి సుబ్బరామయ్యలు హాజరవుతారన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ సీఎం నారా చంద్రబాబునాయుడు హాజరవుతారన్నారు. రాష్ట్రంలోని సర్పంచులందరూ సదస్సుకు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## ర్రాషాభివృద్ధికి చంద్రబాబును సీఎం చేయాలి

### – టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పుత్తా నరసింహారెడ్డి

**పెండ్లిమర్రి, జనవరి 2, ప్రభాతవార్త**



మండలంలోని పెండ్లిమర్రి పంచాయతీలో భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టీడీపీ కమలాపురం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పుత్తా నరసింహారెడ్డి హాజరై చంద్రబాబు మేనిఫెస్టోను ప్రజ లకు వివరించారు. వచ్చే ఎన్నికల్లో తెదేపాను గెలిపించి రాష్ట్రాన్ని అభివృద్ధి చేసుకోవాల్సిన బాధ్యత ప్రజలందరిపై ఉందన్నారు. మాజీ సర్పంచ్ నాగమల్లయ్య ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. కమలాపురం నియోజకవర్గం మరింత అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో మండల కమిటీ అధ్యక్షుడు గంగిరెడ్డి, టీడీపీ నాయకులు కిశోర్ రెడ్డి, అన్నమయ్య, మాజీ ఛైర్మన్ విశ్వనాథరెడ్డి, రాజారెడ్డి, ఈశ్వర్ రెడ్డి, టీడీపీ నాయకకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

## జేసీఆర్‌కు తంబళ్లపల్లె ప్రజల బ్రహ్మారథం

### – మహిళలు మంగళహారతులతో స్వాగతాలు

**బి.కొత్తకోట, జనవరి 2, ప్రభాతవార్త**



తంబళ్లపల్లె నియోజకవర్గంలో ప్రముఖ పారిశ్రామికవేత్త దాసిరిపల్లి జయ చంద్రారెడ్డి తెదేపాలో చేరారు. మొదట పార్టీలో నూతన ఉత్తేజంతో పాటు అన్ని వర్గాల ప్రజలు తమకు అండగా నిలబడే నాయకుడు దొరికాడని వారి సంతోషానికి అవధులు లేవు. పార్టీలో చేరిన నాటి నుంచి దాసిరిపల్లి జయచంద్రారెడ్డి నియోజకవర్గంలోని ఆరు మండలాల్లో తెదేపా, జనసేనపార్టీ నాయకుల సహకా రంతో ప్రతి రోజు మారుమూల గ్రామ సీమల్లో సుడిగాలి పర్యటనలు చేస్తూ బాబు ష్యూరిటీ, భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని ఉధృతం చేస్తున్నాడు. గత నాలుగున్నర సంవత్సరాలుగా అధికార పార్టీ దౌర్జన్యాలు, అక్రమ కేసులు అనుభవించిన తెదేపా మండల స్థాయి నాయకులు, కార్యకర్తలు జయచంద్రారెడ్డి రాకతో ప్రభుత్వ అరాచక సంకెళ్లు తెంచుకొని మమ్మలను ఆదుకునే యువ నాయకుడు వచ్చాడని ఆయన వెంట నడవడానికి పోటీ పడడం విశేషం. నియోజకవర్గంలో తనకున్న అపార బంధువర్గం సహకారం అందివ్వడంతో పాటు మేము నీకు అండగా ఉంటామని జయచంద్రారెడ్డికి హామీ ఇవ్వడం ఆయన బలం రెండింతలు అయింది. మరో కోణంలో బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమాలలో భాగంగా మారుమూల గ్రామాల్లో ప్రజలతో మమేకమై వారి సమస్యలను అడిగి తెలుసుకుని ఆప్యాయంగా పలకరిస్తూ మన ప్రభుత్వం వచ్చిన వెంటనే పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇస్తూ పర్యటనలకు శ్రీకారం చుట్టారు. ఏ గ్రామానికి వెళ్లినా గ్రామీణ ప్రాంతంలోని అన్ని వర్గాల ప్రజలు ఆయన రాకను ఘనంగా స్వాగతిస్తూ జయజయ ద్వానాలతో మా నాయకుడు నువ్వే అంటూ నినాదాలు చేయడం విశేషం. ముఖ్యంగా మహిళలు, రైతులు నిరుద్యోగ యువత, ఎస్సీ, ఎస్సీ, బీసీ, మైనార్టీ వర్గాల ప్రజలు జయచంద్రారెడ్డి రాకను స్వాగతిస్తూ పూల వర్షాలు కురిపిస్తూ మంగళహారతులతో జయమయ ద్వానాలు మోగించారు. తంబళ్లపల్లె ప్రాంతంలో పారిశ్రామిక అభివృద్ధితో పాటు రైతుల వ్యవసాయ పంటల గిట్టుబాటు కోసం పలు రకాల పరిశ్రమలు ఏర్పాటు చేసి నిరుద్యోగ సమస్యను పూర్తిగా నిర్మూలనకు సిద్ధమయ్యారు. తెదేపా జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు, కార్యదర్శి లోకేష్ ఆదేశాలతో తెలుగు దేశం పార్టీ తంబళ్లపల్లె నియోజకవర్గంలో ఘన విజయం సాధించడానికి వెనుతిరిగి చూడకుండా రేయింబవళ్లు గ్రామాల్లోని ప్రతి గడపలో అధికార పార్టీ వైఫల్యాలను ఎండగడుతూ పార్టీ నినాదాన్ని ప్రజలకు అవగాహన కల్పిస్తూ సుడిగాలి పర్యటన చేస్తున్నాడు. తంబళ్లపల్లె నియోజకవర్గ ప్రజలు సైతం జయ చంద్రారెడ్డి నిస్వార్థ సేవ, దానగుణం, అన్ని వర్గాల ప్రజలను ఆప్యాయంగా పలకరించడం పసిగట్టి నిర్భయంగా జయచంద్రారెడ్డి రాకను స్వాగతిస్తూ వవిజయ సంకేతాన్ని కళ్లెదుటే సాక్ష్యాత్కరిస్తున్నారు.

## 5, 6 తేదీల్లో కడప బాలోత్సవం

**కడప వైద్యవిభాగం, జనవరి 2, ప్రభాతవార్త**



మొదటి పిల్లల పండగ బాలోత్సవం జనవరి 5, 6 తేదీల్లో మరియా పురంలోని సెయింట్ జోసెఫ్ బాలుర పాఠశాలలో నిర్వహిస్తున్నామని కడప బాలోత్సవ కమిటీ అధ్యక్షులు గోపాల్, ప్రధాన కార్యదర్శి రాజవేఖర్ రాహుల్ తెలిపారు. మంగళవారం స్థానిక వైఎస్ఆర్ ప్రెస్‌క్లబ్‌లో వారు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ బాలల ప్రతిభా పాటవాలు, ఆటల సాంస్కృతిక కార్యక్రమాలు పిల్లల మానసిక వికాసానికి తోడ్పడతాయన్నారు. పిల్లల అభిరు చులు, ఆసక్తులను, సంజనను, జ్ఞాన తృష్ణను ప్రోత్సహించేందుకు కడప బాలో త్సవాన్ని నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో బాలోత్సవ కమిటీ వారు వెంకట సుబ్బయ్య, బాల ఎల్లారెడ్డి, లక్ష్మీ రాజా, శివరాం, సుందరయ్య, మహేష్, ధీరజ్, సునీత పాల్గొన్నారు.

## కేంద్ర అభివృద్ధి పథకాలు సద్వినియోగం చేసుకోండి

**తంబళ్లపల్లె, జనవరి 2, ప్రభాతవార్త**



కేంద్ర అభివృద్ధి, సంక్షేమ పథకా లను గ్రామీణ ప్రాంతాల్లోని నిరుపేద ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని బీజేపీ కోఆర్డినేటర్ మనోహర్‌గౌడ్ కోరారు. మంగళవారం మండలంలోని కొటాల, గోపిదిన్నె పంచాయతీల్లో భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీడీవో సురేంద్రనాథ్, తహసీల్దారు శ్రీనివాసులు, ఎంఈవో త్యాగరాజు, కోసువారిపల్లి డాక్టర్ శివకుమార్, ఎంఈఓలు అశోక్, హరినాథ్, సుజాత, ఏపీవో అంజనప్ప తమ శాఖల పరిధిలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ పనుల వివరాలను గ్రామ సభకు వివరించారు. అదే విధంగా సమస్యలుంటే తమ దృష్టికి తీసుకురావాలని వెంటనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం పలువురు లబ్ధిదారులకు ఆయుస్మాన్ భవ హెల్త్ కార్డులు ఉజ్వల పథకంలో గ్యాస్ కనెక్షన్ పరికరాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చిన్నారులు దేశభక్తి పై ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రజలను ఆకట్టుకున్నాయి. కార్య క్రమంలో కార్యదర్శులు నరసింహులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, ప్రజలు పాల్గొన్నారు.

## సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తా : శ్రీకాంత్‌రెడ్డి

రాయచోటి రూరల్, జనవరి 2, ప్రభాతవార్త



సమగ్ర శిక్ష పరిధిలోని మండల విద్యాశాఖ కార్యాలయంలో కేజీబీవీలో విధులు నిర్వర్తించే వివిధ విభాగాల ఉద్యోగులు జిల్లా కలెక్ట రేట్ వద్ద చేపట్టిన నిరవధిక దీక్ష శిబిరాన్ని మంగళవారం ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి సందర్శించారు. శ్రీకాంత్‌రెడ్డి ఉద్యోగుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సమగ్ర శిక్ష ఉద్యోగులందరికీ హెచ్‌ఆర్ పాలసీ అమలు చేయాలని, మినిమం ఆఫ్ టైం స్కేల్, హెచ్ఆర్ఏ, డీఏ అమలు చేసి వేతనాలు పెంచాలని, ప్రస్తుతం ఉన్న పార్ట్‌టైం విధానాన్ని రద్దు చేసి ఫుల్ టైం కాంట్రాక్టు విధానాన్ని అమలు చేసి వేతనాలు పెంచాలని ఔట్‌సోర్సింగ్ సిబ్బందిని కాంట్రాక్టు పద్దతిలోకి మార్చి మినిమం ఆఫ్సన్లు వేతనాలు పెంచాలని రూ.10లక్షల రిటైర్‌మెంట్ బెనిఫిట్ గ్రాటివిటీ కల్పించాలని సామాజిక భద్రతా పథకాలు ఈపీఎఫ్, ఈఎస్ఐ కార్డు సదుపాయాన్ని కల్పించాలని, పదవీ విరమణ వయసు 62 సంవత్సరాలకు పెంచాలని తదితర సమస్యలను ఎమ్మెల్యే శ్రీకాత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. విద్యాశాఖలో సమగ్ర శిక్ష ఉద్యోగుల సేవలు అభినందనీయమని ఎమ్మెల్యే తెలిపారు. సమస్యలను విద్యాశాఖామంత్రి మరియు స్టేట్ ప్రాజెక్టు డైరెక్టర్ దృష్టికి తీసుకెళ్లి న్యాయం అందేలా చేస్తామని శ్రీకాంత్‌రెడ్డి హామీ ఇచ్చారు.

## అనంతయ్యగారిపల్లెలో భారత్ సంకల్పయాత్ర

పుల్లంపేట, జనవరి 2 ప్రభాతవార్త



పుల్లంపేట మండలం అనంతయ్య గారిపల్లెలో వీక్షిత్ భారత్ సంకల్పయాత్ర కార్యక్రమాన్ని మంగళ వారం మండలస్థాయి అధికారులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సాధికారతపై మహిళలకు భరోసా, ఆయుష్మాన్ భారత్, అనగా రిన వర్గాలకు సామాజిక భద్రత, రైతు సంక్షేమానికి భరోసా, ఆహార భద్రకు భరోసా, ఇంకా పలు పథకాలను గురించి కేంద్ర పలు ప్రభుత్వ పథకాల గురించి అధికారులు ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో అనంతయ్య గారిపల్లె కు చెందిన ప్రజాప్రతినిధులు రాజారెడ్డి, బుసినేని ప్రభాకర్, హెచ్‌పి గ్యాస్ డీలర్, అధికారులు ఎండిఓ కృష్ణమూర్తి, ఇఒపిఆర్‌డి ప్రకాష్, అంగన్వాడి మణెమ్మ, వైద్యాధికారులు, హౌసింగ్ ఎఇ, ఇంకా పలువురు అధికారులు, గ్రామ ప్రజలు, వైద్య సిబ్బంది, పలు శాఖలకు చెందిన సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## సంపూర్ణారోగ్యమే జగనన్న సురక్ష ప్రధాన లక్ష్యం

– ఎడిఎమ్‌హెచ్ఓ రవిబాబు

గోపవరం,జనవరి 2 ప్రభాతవార్త;



సంపూర్ణారోగ్యాన్ని అందించడమే జగనన్న ఆరోగ్య సుర క్ష పథకం ప్రధాన లక్ష్యం అని అదనపు జిల్లా వైద్యఆరోగ్య అధికారి రవి బాబు అన్నారు. మండలంలోని బేతాయిపల్లెలోని సచివాలయం ఆవరణలో మంగ్లవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాంత్మకంగా తీసుకొన్న ఈ కార్యక్రమాన్ని విజయ వంతం చేయాలని అధికారులను కోరారు. మండల వైద్యాదికారి మహేశ్వరరెడ్డి ఆద్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.అనంతరం ఆయన మాట్లాడతూ ఈ వైద్య శిబిరంలో 207 మందికి పలు రకాలైన వైద్య పరీక్షలను నిర్వహించామన్నారు. ఇందులో ముగ్గురిని ఉన్నత వైద్యం కోసం రెఫర్ చేసామన్నారు.ప్రతి గ్రామంలో వైద్య సిబ్బంది అందుబాటులో ఉన్నారన్నారు.వీరి సేవలను ప్రతి ఒక్కరూ సద్వినియోగ పరచుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎంపిడిఓ సాయినాయక్, ఎంఎస్ఓ నాగరాజ,వైద్యులు చరన్,రాఘవేద్ర,సిహెచ్ఓ గౌస్,హెల్త్‌సూపర్‌వైజర్ శివరామిరెడ్డి,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుంచి జగన్మాత ఈశ్వరీ దేవి ఆరాధనోత్సవాలు

బ్రహ్మంగారిమఠం, జనవరి 2(ప్రభాతవార్త)

కాలజ్ఞాన విడచితులైన జగద్గురు శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వాముల వారు ధర్మపత్ని శ్రీ మాతా గోవింద మాంబ మహాదేవి దివ్యాను గ్రహం తో వారి కుమారుడైన పూజ్య శ్రీ గోవిందస్వాములవారు, ధర్మపత్ని శ్రీమాత గిరియాంబ దంపతుల జ్యేష్ట పుత్రికగా జన్మించిన పరమేశ్వరి స్వరూపిణి యోగనిష్ట గరిష్టిని, జగన్మాతయని ఖ్యాతి గాంచిన శ్రీశ్రీశ్రీ ఈశ్వరి మహాదేవి పవిత్ర సుధినమైన 5వ తేది శుక్రవారం మార్గశిర బహుళ నవమి, శ్రీ ఈశ్వరీదేవి అమ్మవారు సజీవ సమాధి యోగనిష్ట వహించిన సుదినం. కందిమల్లాయపల్లె పుర శ్రీ ఈశ్వరిదేవి మఠం నందు పూజ్యశ్రీ మఠాధిపతులు శ్రీశ్రీశ్రీ శివకుమార స్వామి ఆశీస్సులతో భక్త,జన ద్రవ్య సహాయంతో ప్రతి సంవత్సరం ఆరాధన మహోత్సవాలు అన్నదాన నిత్య నైమితికాది కార్యక్రమాలు జరుగును. అలాగే శ్రీ శోభకృత్ నామ సంవత్సరంమార్గశిర బహుళ నవమి అమ్మవారి పూజలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కాగలరని ఆ రోజే మధ్యాహ్నం దీక్షా బంధ అలంకరణ, రాత్రికి సింహవాహన గ్రామోత్సవం, సహస్రదీపాలంకరణ, తులా భారం, సాంస్కృతిక నిర్వహించనున్నట్లు ఆలయ ఈశో బి.వి.జగన్ మోహన్‌రెడ్డి తెలిపారు. ఆయన మాట్లాడుతూ అమ్మవారికి విరాళాలు ఇచ్చే దాతలు శ్రీ ఈశ్వరిదేవి మఠం పేరున విరాళాలు వసూలు చేయుటకు ఎలాంటి వ్యక్తిని, కమిటిని గాని నిర్ణయించలేదని, అలా ఎవరైనా విరాళాలు సేకరణకు వచ్చిన భక్తులకు ఇచ్చిన వివరాళాలు మఠానికి చెందవన్నారు. విరాళాలు అందజేసేవారు ఈశ్వరిదేవి అమ్మవారి మఠంలో అందజేస్తే తగు రశీదు పొందాలన్నారు.

## పాదయాత్రలో ఇచ్చిన హామీకి శంకుస్థాపన

బద్వేలు ,జనవరి 2 ప్రభాతవార్త



తెలుగుదేశం పార్టీ యువనేత రితేష్‌కుమార్‌రెడ్డి పల్లెపల్లెకు రితీష్ అన్న కార్యక్రమంతో కాశినాయన మండలంలో పర్యటించినపుడు రైతు లకు ఇచ్చిన హామీని నేడు వైసీపీ ప్రభుత్వం శంకుస్తాపన చేయడం శోచనీయమని తెలుగు దేశం కాశినాయన మండల నాయకులు గురివిరెడ్డి, విజయ్‌కుమార్, పోరుమామిళ్ల తెలుగుదేశం అధ్యక్షులు భైరవప్రసాద్, శ్రీనివాసులరెడ్డి, వెంకటరెడ్డిలు అన్నారు. ఇన్ని రోజులు కాశినాయన మండల గంగనపల్లె ఎత్తిపోతల పథకం గుర్తుకురానిది నేడు గుర్తుకు వచ్చి శంకుస్తాపన చేయడం చూస్తుంటే రితేష్ రెడ్డి హామీ ఇచ్చాక వేగంగా చేయడం శుభపరిణామమన్నారు.రితేష్‌రెడ్డి రైతులకు హామీ ఇచ్చేంత వరకు ఈ ప్రాంత రైతాంగానికి ఇచ్చిన హామీ గుర్తుకు రాలేదా అని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి స్వంత జిల్లాలో అభివద్దికి వెనకడుగు వేయడం దురదృష్టకరమని బద్వేలులో ఎక్కడే గాని అబివృద్ది లేదని లిఫ్ట్ ఇరిగేషన్‌కు శంకుస్థాపన చేశారు. మరి మిగతా హామీల మాటేమిటని ప్రశ్నించారు.

## డిఐజి నుంచి ఐజిగా పదోన్నతి

పీలేరు, జనవరి 2 ప్రభాతవార్త:

పీలేరుకు చెందిన ఎం.రవిప్రకాష్ డిఐజి నుంచి ఐజిగా పదోన్నతి పొందారు. జనవరి 1న ఏపిస్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంటు బ్యూరో కమీషనర్‌గా పదవీబాధ్యతలు చేపట్టారు. ఉమ్మడి ఏపిలోని వివిధ జిల్లాల్లో 1998నుండి డిఎస్‌పి, అడిషనల్ ఎస్‌పి, ఎస్‌పి, డిఐజిగా సమర్థవంతంగా పనిచేసిన రవిప్రకాష్ అనధికాలంలోని ఐజి హోదాలో సెబ్ డైరెక్టర్‌గా నియామకం జరిగింది. ఆయన సమర్థతకు గుర్తింపుగా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి వాలంటరీ మెడల్, ప్రెసిడెంట్ మెడల్స్‌ను బహుకరించి సన్మానించారు. ఐజిగా పదోన్నతి పొందిన తరువాత సెబ్ కమీషనర్‌గా ప్రభుత్వం ఆయనకు బాధ్యతలు అప్పగించింది. రవిప్రకాష్ స్వస్థలం పీలేరు మండలం వేపలబైలు గ్రామం, తండ్రి రిటైర్డు డిఎస్‌పి రామచంద్రయ్య, సోదరుడు కిరణ్‌కుమార్ గూడూరుఆర్డీఓగా విధులు నిర్వహిస్తున్నారు.

## వేంపల్లెలో శ్రీరాముని అక్షింతల పంపిణీ

వేంపల్లె, జనవరి 2, ప్రభాతవార్త

అయోధ్య శ్రీరామచంద్రుడి భవ్య మందిర నిర్మాణం, ప్రాణప్రతిష్ఠాపన సందర్భంగా స్వామి ఆశీస్సులతో కూడిన కరపత్రం, శ్రీరాముని చిత్రపటం, అక్షింతలను వేంపల్లె ప్రియాతోటలో బీజేపీ నాయకులు ఇంటింటికీ పంపిణీ చేశారు. ఈ సందర భంగా బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి గాలి హరిప్రసాద్ మాట్లాడుతూ బీజేపీ పెద్దలు మురళి మనోహర్‌జోషి, లాల్ కృష్ణ అద్వానీ వంటి పెద్దలు ప్రాణాలైనా అర్పిస్తాం.. రక్తాన్నైనా చిందిస్తాం, రామమందిరం నిర్మిస్తామని చెప్పడం జరిగిందన్నారు. ఐదు శతాబ్దాల సుదీర్ఘ నిరీక్షణ తరువాత భవ్యమైన రామమందిరాన్ని మనం చూస్తున్నామని తెలిపారు. జనవరి 22న స్వామివారి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమాన్ని ప్రసాదర మాధ్యమాలలో ప్రత్యక్ష ప్రసారం ద్వారా చూడాలని చెప్పారు. జనవరి 22న దేశంలో పెద్దఎత్తున దీపావళి పండుగ చేస్తారని తెలిపారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షురాలు పి.సుష్మా, కిసాన్‌మోర్చ, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.ప్రసాద్‌రెడ్డి, దొంతు సుమన్, రవికుమార్, నాగపవన్, భాను, తదితరులు పాల్గొన్నారు.

## నర్రెడ్డి శివప్రకాష్‌రెడ్డికి మాతృవియోగం

పులివెందుల, జనవరి 2, ప్రభాతవార్త

పారిశ్రామికవేత్త నర్రెడ్డి శివప్రకాష్‌రెడ్డి తల్లి పుల్లమ్మ (93) మంగళవారం తెల్లవారుజామున మృతిచెందారు. దీంతో ఆమె కుమారులు శివప్రకాష్‌రెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, కుమార్తెలు సర్వేశ్వరమ్మ, సౌభాగ్యమ్మ, శివలక్ష్మి, రాజేశ్వరి, లక్ష్మీదేవి, కోడళ్లు అరుణ, సునీత, అల్లుళ్లు నారాయణరెడ్డి, సుధాకర్‌రెడ్డి, స్టాలిస రెడ్డి, రామసుబ్బారెడ్డిలు నేత్రదానానికి అంగీకరిస్తూ స్నేహిత అమృతహస్తం సేవా సమితి నేత్ర సేకరణ కేంద్రం అధ్యక్షులు రాజుకు సమాచారం ఇవ్వడంతో టెక్నీషియన్ హరీష్‌తో హుటాహుటిన మృతురాలి స్వగృహానికి వెళ్లి పార్థివదేహం నుండి కార్నియాలు సేకరించి హైదరాబాదులోని డాక్టర్ అగర్వాల్ నేత్రనిధికి పంపించారు. ఈ సందర్బంగా నేత్రదానానికి అంగీకారం తెలిపిన పుల్లమ్మ కుటుంట సభ్యులకు, పురప్రముఖులు, బంధువులు, సేవా సమితి బృందం కృతజ్ఞతలు తెలిపారు.

## పారిశుద్ధ్యానికి తోట కుటుంబం పెద్దపీట

ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు

రైల్వేకోడూరు రూరల్, జనవరి 2 ప్రభాతవార్త



రైల్వే కోడూరు పట్టణంలో పెరిగిన జనాభాను దృష్టిలో ఉంచుకుని పారి శుద్ధ్యానికి పెద్దపీట వేసేందుకు తోట శివసాయి బ్రదర్స్ తండ్రి పేరుతో 2 ట్రాలీ ట్రాక్టర్లను అందజేయడం గొప్ప విషయమని ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు అన్నారు. సోమవారం నూతన సంవత్సరాన్ని దృష్టిలో ఉంచుకుని తోట శివసాయి బ్రదర్స్‌ట్రాక్టర్ల ట్రాలీల తాళాలను ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులుకు వైసిపి కార్యాలయంలో అందజేశారు. రానున్న రోజుల్లో పట్టణంలో పారిశుద్ధ్యానికి ఎంతో ఈ ట్రాలీ ట్రాక్టర్లు ఉపయోగపడతాయని వారు అన్నారు. అనంతరం ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు, వైస్ ఎంపిపి రామిరెడ్డి ధ్వజారెడ్డిలు తోట శివసాయి, సుబ్రమణ్యంసాయిలను ఘనంగా పూలమాలలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో అన్నమయ్యజిల్లా వ్యవసాయ సలహామండలి ఛైర్మన్ పంజం సుకుమార్‌రెడ్డి, జడ్‌పిటిసి పాలెంకోట రత్నమ్మ, సుధాకర్‌రాజు, గునిశెట్టి రమేష్, మార్కెట్‌కమిటి ఛైర్మన్ సుబ్బరామరాజు, సుదర్శన్‌రాజుతో పాటు అన్వర్‌బాషా, కరిముల్లా, కోడూరు మస్తాన్, ముజీబ్ తదితరులు పాల్గొన్నారు.

## సమ్మె పట్ల ప్రభుత్వ నిర్లక్ష్యం శోచనీయం

టిడిపి జిల్లా అధ్యక్షులు జగన్‌రాజు

రాజంపేట అర్బన్, జనవరి 2 ప్రభాతవార్త



గత 8 రోజులుగా డిమాండ్ల సాధన కోసం సమ్మె చేస్తున్న మున్సిపల్ కార్మికుల సమస్యల పరిష్కారం విషయంలో జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడం శోచనీయమని తెలుగు దేశంపార్టీ జిల్లా అధ్యక్షులు చమర్తి జగన్‌మోహన్‌రాజు విమర్శించారు.

స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద సమ్మె చేస్తున్న మున్సిపల్ కార్మికులకు మంగళవారం జగన్‌మోహన్‌రాజు సంఘీ భావం తెలిపారు. కార్మికుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పారిశుద్ధ్య కార్మికులను ఉద్దేశించి మాట్లాడుతూ మున్సిపాలిటిల్లో ప్రజలు ఆరోగ్యంగా ఉండేందుకు పారిశుద్ధ్య కార్మికుల పాత్ర ఎంతో కీలకమైందన్నారు. అలాంటి వారిపట్ల రాష్ట్ర ప్రభుత్వం ఉదాసీనతగా వ్యవహరించడం తగదన్నారు. డిమాండ్‌లు పరిష్కరించకపోగా కార్మికుల ఉద్యమాన్ని అణచివేసేందుకు ప్రయత్నించడం ఇంకా దారుణ మన్నారు. ఎన్నికల ముందు మున్సిపల్ కార్మికులకు బోలెడు హామీలు ఇచ్చి నేడు అధికారంలోకి వచ్చిన తర్వాత అడిగితే బెదిరించడం దుర్మార్గమన్నారు. ఇకనైనా జగన్‌సర్కార్ కళ్లు తెరిచి మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికుల సమస్యలను పరిష్కరించాలని హితవు పలికారు. తెలుగుదేశం హయాంలో 6 వేలు వేతనం పెంచిన విషయాన్ని గుర్తించుకోవాలని సూచిం చారు. సమాన పనికి సమాన వేతనం కల్పించాలని సుప్రీంకోర్టు ఆదేశించినప్పుడు జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వానికి పారిశుద్ధ్య కార్మికుల సమస్యలు పరిష్కరించేందుకు ఏమి ఇబ్బంది అని ప్రశ్నించారు. 4 నెలల్లో తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి రావడం ఖాయమని, కార్మికుల సమస్యలు పరిష్కరించేందుకు చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకు పోతామన్నారు.

## మత్తు పదార్థాలకు విద్యార్థులు బానిసలు కారాదు : డిఇఓ

మదనపల్లెక్రైం, జనవరి 2 ప్రభాతవార్త :



పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు మాదకద్రవ్యాలు, మత్తు వ్యసనాలు అనే అంశంపై అవగా హన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధు లుగా డిఈఓ పురుషోత్తం, ఆర్డీఓ ఎంఎస్.మురళిలు పాల్గొన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో విద్యార్థులు మత్తు పదార్థాలకు అలవాటుపడి జీవితాలను నాశనం చేసుకొంటున్నారని, చదువుకోవాల్సిన వయస్సులో ఇలాంటి వాటిని వినియోగించడం వల్ల అనారోగ్య రావడంతో సమాజంలో చిన్నచూపు చూస్తుందన్నారు. మత్తు పదార్థాలు వినియోగిస్తే కలిగి నష్టాలపై వారు వివరించారు. అనంతరం విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో వన్‌టౌన్ సిఐ వల్లిబసు, ఎంఈఓలు ప్రభాకర్‌రెడ్డి, రాజగోపాల్, సైకాల జిస్టు సుధాకర్‌రెడ్డి, పాఠశాల హెచ్‌ఎం సుబ్బారెడ్డి, రామ్మూర్తితో పాలు పలువురు పాల్గొన్నారు.

## ప్రజాసంక్షేమమే ధ్యేయం : చింతల

పీలేరు, జనవరి 2 ప్రభాతవార్త :



ప్రజాసంక్షేమమే జగనన్న ప్రభుత్వ ధ్యేయమని పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి అన్నారు. మంగళవారం పీలేరులోని కడపరోడ్డు ఫైర్ కార్యా లయం వద్ద కాపుల్లె స్కూల్, ఎర్రమందక్రాస్‌ల్లో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ఎమ్మెల్యే నిర్వహించారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సమస్యలను తమ దృష్టికి తెస్తే పరిష్కరిస్తానని ప్రజలకు భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే జీవి.శ్రీనాథ్‌రెడ్డి,ఎంపిపి సతీష్‌రెడ్డి, సర్పంచ్ షేక్ జీనత్‌షఫి, వైఎస్‌ఆర్ సిపి నాయకులు రాకేష్‌రెడ్డి, గుర్రం సురేంద్రరెడ్డి, జావీద్, ఎంపిపి ఉదయ్, జోనల్ ఇన్‌చార్జ్ మహితా అనంద, టూరిజం మెంబర్ షాకీర్, పంచాయితీ ఈఓ ప్రసాద్‌రెడ్డి, సునీల్‌రెడ్డి, సచివాలయ సిబ్బంది, గృహ సారదులు, వివిధశాఖల అధికారులు పాల్గొన్నారు.

## బాబు ష్యూరిటీ భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమంలో పుట్టా సుధాకర్ యాదవ్

ఖాజీపేట జనవరి 2, ప్రభాతవార్త



రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకే సాధ్యం అని మైదుకూరు నియోజక వర్గ టీడీపీ ఇన్చార్జి,తిరుమల తిరుపతి దేవస్థానం మాజీ చైర్మన్ పుట్టా సుధాకర్ యాదవ్ పేర్కొన్నారు. మంగళవారం సాయంత్రం ఖాజీపేట మండలంలోని పత్తురు గ్రామంలో బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమంలో ఆయన ఇంటింటికీ తిరిగారు. ఇంటింటికీ వెళ్లి మహిళలు, రైతులు,ప్రజలను కలిసి బాబు ప్రకటించిన మ్యాని ఫెస్టోలోని పథకాల గురించి వివరించారు. ప్రతి కుటుంబానికి సంవత్సరానికి మూడు సిలిండర్లు,మహిళలకు జిల్లాలో ఆర్టీసి బస్సులో ఉచిత ప్రయాణం, చదువుకునే పిల్లలకు ఒక్కొక్కరికి రూ.15 వేలు, నిరుద్యోగ భృతి రూ.3వేలు, మహిళకు నెలకు రూ.15 వందలు పథకాలను గురించి ఆయన ప్రచారం చేశారు. కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షులు లక్ష్మి రెడ్డి,మాజీ రాష్ట్ర కార్యనిర్వా హక మైనారిటీ సెల్ కార్యదర్శి సిద్దారం ఖదిరుల్లా,టీడీపీ రాష్ట్ర మైనారిటీ కార్యదర్శి ఫరూక్, హబీబ్,తుట్టే రాము యాదవ్, చిట్టి గారిశంకర్ నాయుడు, గోవిందు సుబ్బయ్య,పల్లె గంగాధర్, పత్తూరు ఉపసర్పంచ్ రమణ తెదేపా నేతలు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆడదాం ఆంధ్రలో ఆటగాళ్లు రాక అధికారులు నిరీక్షణ

మైదుకూరు రూరల్,జనవరి 02,ప్రభాతవార్త:



మైదుకూరు మండల రూరల్ పరిధిలోని నంద్యాల పేట 1 గ్రామ సచివాలయం పరిధిలోని(జీవి సత్రం)జిల్లా పరిషత్ హైస్కూల్లో ఆడదాం ఆంధ్ర కార్యక్రమంలో అధికారులు సచివాలయ సిబ్బంది వాలీబాల్ ఆటగాళ్ల కోసం మధ్యాహ్నం 12 గంటల వరకు నిరీక్షణ చేశారు. అనంతరం కొంతమంది ఆట గాళ్లు రావడంతో వారిచేత వాలీబాల్ ఆట ఆడించారు.ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో మొట్ట మొదటగా రాష్ట్ర వ్యాప్తంగా ఆడదం ఆంధ్ర ప్రోగ్రాం ఏర్పాటు చేసే ఐదు ఆటలను ఆడించడం ఆటలాడుటకు నమోదు చేసుకున్న ప్రతి క్రీడాకారుడు పాల్గొనాలని అందరూ ఆరోగ్యంగా ఉండాలంటే కచ్చితంగా 15 సంవత్సరాల నుండి 60 సంవత్సరాల వరకు వయసు ఉన్న గ్రామ ప్రజలు యువకులు విద్యా ర్థులు ఎవరైనా ఈ ఆటల్లో పాల్గొన వచ్చునని ఎవరైనా ఉత్సాహంగా ఉండి ఆటగాళ్ళ ముందుకు వచ్చినట్లయితే వారిని కూడా అప్పుడే పేరు నమోదు చేసు కుని ఆటలాడించడం జరుగుతుందని అధికారులు,రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రచారం హోరెత్తించిన అధికారులకు మాత్రం తలనొప్పిగా ఉన్నట్లుంది. ముందుగా విద్యార్థి దశ నుండి ఆటల్లో నైపుణ్యం లేకపోవడం ఇంతక ముందు జిల్లా పరిషత్ హై స్కూల్ నందు ఇలాంటి ప్రోగ్రామ్ లేకపోవడం వల్ల ఈ సమస్య ఉన్నట్లు కొందరు తెలిపారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ అధికారి జి.మాల్యాద్రి,జిల్లా పరిషత్ హై స్కూల్ పి.వెంకటసుబ్బయ్య పి.డి,ఇన్చార్జులు యన్.రమణి,యం.చంద్రకళ,కె.వెంకట కళావతి,ఏఎన్ఎం సిబ్బంది,సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే

ప్రొద్దుటూరు, జనవరి 2, ప్రభాతవార్త



ప్రొద్దుటూరు మండలం కొత్తపల్లె పంచాయతీ పరిధిలోని అమృతనగర్‌లో సీసీ రోడ్డు నిర్మాణానికి రూ.20లక్షల అంచనా వ్యయంతో ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద రెడ్డి మంగళవారం పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు ఆయనను కలిసి తమ సమస్యను పరిష్కరించాలని కోరారు. కొన్నేళ్లుగా కాలువలు, రోడ్డు లేక ఇబ్బందులు ఎదుర్కుంటున్నామని ఆయన దృష్టికి తెచ్చా రు. వారి సమస్యలను సానుకూలంగా విన్న మెమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి మూడు రోజులలో అధికారులతో సమావేశం ఏర్పాటుచేసి స్థానిక సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో వైసిపి రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి, రాయలసీమ పోలీస్ కంప్లైంట్ అధారిటి సభ్యులు కాకర్ల నాగశేశారెడ్డి, మాజీ కౌన్సిలర్ సొరి సుభాష్‌రెడ్డి, ఎంపీటీసీ డిష్ శ్రీనివాసులు మరియు వార్డు మెంబర్లు హనుమంత రెడ్డి, చికెన్ బాష, మోసె, తాటి గోపాల్‌యాదవ్, లక్ష్మీనారాయణ రెడ్డి, సచివాలయ కన్వీనర్లు మేరువకిషోర్, నందం మల్లేష్, వైకాపా నాయకులు నల్లమల్ల ఓబులేసు, జ్యేష్టాది ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర అభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యం

ప్రొద్దుటూరు, జనవరి 2, ప్రభాతవార్త



రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమం నారా చంద్రబాబు నాయుడుతోనే సాధ్యమని, జగన్ అరాచక పాలనకు రోజులు దగ్గర పడ్డాయని టిడిపి ఇంచార్జ్ ప్రవీణ్ కుమార్ రెడ్డి సతీమణి మౌనికా రెడ్డి, సోదరి హరితా రెడ్డిపేర్కొన్నారు. ప్రొద్దుటూరు మండలం కొత్తపల్లె పంచాయతీ పరిధిలోని కానపల్లె గ్రామంలో మంగళవారం నిర్వహించిన బాబుష్యూరిటి భవి శ్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలుగు దేశం పార్టీ ప్రకటించిన మినీ మెనిఫెస్టోలోని సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ కరపత్రాలు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో కడప పార్లమెంట్ అధికార ప్రతినిధి ఆవుల దస్తగిరి, 6వ వార్డ్ మాజీ కౌన్సిలర్ భాగ్యమ్మ, సుధీర్ కుమార్, కిషోర్‌కుమార్, కానపల్లి దేవేంద్రారెడ్డి, బాల్‌రెడ్డి, చిన్నపుల్లయ్య, సుంక రణ వేణుగోపాల్, ప్రతాప్‌రెడ్డి, వినోద్‌రెడ్డి, సుబ్బారెడ్డి, రామాంజనేయులు యాదవ్, తమ్మిశెట్టి శ్రీనివాసులు, కమాల్‌బాష, భగత్‌సింగ్ కాలనీ పట్నం మాబాష, మొహీ ద్దీన్, నందమూరి షరీఫ్, టిడిపి నాయకులు కార్యకర్తలు నందమూరి అభిమానులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## అభిమాన నాయకుల విజయంకోసం మహిళలకు పసుపు కుంకుమ

ప్రొద్దుటూరు, జనవరి 2, ప్రభాతవార్త



తమ అభిమాన నాయకులు సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి తిరిగి రెండవసారి ముఖ్య మంత్రిగా, ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్‌రెడ్డి తిరిగి ముచ్చటగా మూడవసారి ప్రొద్దుటూరు ఎమ్మెల్యేగా విజయం సాధించాలని మంగళవారం స్థానిక ఎర్రన్నకొట్టాలకు చెందిన పెద్దయ్య అనే వైసిపి అభిమాని పెద్దమ్మ తల్లి దేవాలయంలో అమ్మవారికి 101టెంకాయలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వైసిపి నాయకులు ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి అమ్ములదిన్నె సుధాకర్, 6వ వార్డు కౌన్సిలర్ వైజయంతి, 6వ వార్డు వైసిపి ఇంచార్జ్ పంగా సురేష్‌కుమార్ చేతుల మీదుగా మహిళలకు ప్లేట్లు, పసుపుకుంకుమ అందించారు. ఈ సందర్భంగా సుధాకర్ మాదిగ మాట్లాడుతూ వైసిపి అభిమాని పెద్దయ్య కోరిక మేరకు సీఎం జగన్‌మోహన్ రెడ్డి తిరిగి ముఖ్యమంత్రిగా, ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి ముచ్చటగా మూడోసారి ప్రొద్దుటూరు ఎమ్మెల్యేగా విజయం సాధించేలా ఆశీర్వదించాలని అమ్మవారిని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు డ్రైవర్ కొట్టాల సుబ్బరాయుడు, స్థానిక వైసిపి అభిమానులు, ప్రజలు పాల్గొన్నారు.

## మా మొర ఆలకించండి ప్రభో..

చాపాడు, జనవరి 2, ప్రబాతవార్త



గత 22రోజుల నుండి తమ సమస్యల పరిష్కారం కోసం అనేక రకాలుగా దీక్షలు చేపడుతున్నప్పటికి తమ మొర ప్రభుత్వం ఆలకించ లేదని, తమ మొర ఆలకిం చాలని ప్రభుత్వాన్ని అంగన్వాడీలు విన్నవించుకుంటున్నారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట యూనియన్ అధ్యక్షురాలు సుజాత, శ్రీదేవిల ఆధ్వర్యంలో మండలంలోని 22గ్రామ పంచాయతీలలోని అంగన్వాడి కార్య కర్తలు, హెల్పర్లు ధర్నా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా తమ న్యాయమైన డిమాండ్ల సాధనకోసం గత 22రోజుల నుండి వివిధ రూపాలలో ఉద్యమాలు చేపడుతున్నప్పటికి ప్రభుత్వం స్పందించడం లేదని ఇప్పటికైన తమ న్యాయమైన డిమాం డ్ల సాధన కోసం ప్రభుత్వం అంగీకరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో చాపాడు మండల యూనియన్ నాయకులు, అంగన్వాడీ కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## ఎన్జీవోల క్యాలెండర్ ఆవిష్కరణ

ప్రొద్దుటూరు అర్బన్, డిసెంబర్ 2, ప్రభాతవార్త



స్థానిక ఎన్జీవో హోంలో ఎన్జీవో అధ్యక్షుడు కేజే రఘురాం రెడ్డి ఆధ్వర్యంలో ముఖ్యఅతిధిగా డాక్టర్ గీత చేతులమీదుగా 2024 ఏపీ ఎన్జీవో అసోసియేషన్ తాలూకా యూనిట్, ఉమెన్ వింగ్, తాలూకా యూనిట్ క్యాలెండర్ ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ గీతా మాట్లాడుతూ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఎన్జీఓ అధ్యక్షుడు రఘురామిరెడ్డి మాట్లాడుతూ ఉద్యోగులకు పెండింగ్ డీఏలు, డిఎ బకాయిలు, సరెండర్ లీవ్, ఎంక్యాష్‌మెంట్, 3 సంవత్సరముల నుండి పెండింగ్‌లో ఉన్నవరి, అవసరాలకు జీపీఎఫ్‌లో పెట్టుకుంటే రావడం లేదని, కొత్తపీఆర్సీ, ఇలంటి చాలా సమస్యలతో ఉద్యోగులు అసంతృప్తిగా ఉన్నారని తెలుపుతూ ప్రభుత్వం ఈ అన్ని సమస్యలను క్లియర్ చేయాలని కోరారు. ఇలా చేయని పక్షంలో రాష్ట్ర ఏపీఎన్జీవో అసోసియేషన్ ఆధ్వర్యంలో పోరాటాలు చేయడానికి సిద్ధంగా ఉండాలని కోరారు. కార్యక్రమంలో ఎన్జీవో కార్యదర్శి రామసుబ్బయ్య, కోశాధికారి ప్రమీళ, వైస్‌ప్రెసిడెంట్ జయంతి కుమారి, మధు, శివ, సంధ్య, నాగరాజు, ఆర్గనైజింగ్ సెక్ర టరీ ప్రభంజనరెడ్డి, జాయింట్ సెక్రటరీ సుబ్బారెడ్డి, నాగార్జున, అశోక్ కుమార్, ఉమెన్‌వింగ్ జాయిం ట్ సెక్రటరీ సంధ్యారాణి, ఉమెన్ వింగ్ చైర్మెన్ జయమ్మ, ఉమెన్‌వింగ్ కన్వీనర్ సుజాత, ఇతర సభ్యులు కొంతమంది విశ్రాంత ఉద్యోగులు పాల్గొన్నారు.

## అయ్యప్ప మండల పూజ ముగింపు వేడుకలు

రాజంపేట అర్బన్, జనవరి 2 ప్రభాతవార్త



రాజంపేట పట్టణం జాతీయ రహదారిలో వెలసిన అయ్యప్ప స్వామి ఆలయం లో మండల పూజ ముగింపు వేడుకలు మంగళవారం ఆలయంలో ఘనంగా, శాస్త్రోక్తంగా నిర్వహించారు. నవంబరు 16న ప్రారంభమైన మండల పూజలు మంగళ వారం మండల పూజలో అయ్యప్పదీక్ష స్వీకరించిన స్వాములు అంతా శబరిమల వెళుతున్న సందర్భంగా ప్రతేక పూజలు నిర్వహించారు. దీనికితోడు నవంబరు 16న ఆలయంలో అయ్యప్ప మూల విరాట్‌ను కొత్తగా ప్రతిష్ఠించారు. అన్నపూర్ణదేవి విగ్రహాన్ని కూడా ప్రతిష్ఠింపజేశారు. ఈ రెండు దేవతామూర్తులకు 50 రోజుల పాటు ప్రతిరోజు పంచామృతాభిషేకాలను నిర్వహించి నేడు పూర్ణాహుతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రత్యేక హోమ పూజలు చేశారు. పుట్ట మట్టితో పూజలు నిర్వహించారు. అయ్యప్ప, అన్నపూర్ణ దేవిలకు ప్రత్యేక పూజలు నిర్వ హించారు. మధ్యాహ్నం అయ్యప్ప భక్తులకు మున్సిపల్ కమిషనర్ ఎం.జనా ర్దన్‌రెడ్డి బిక్ష ఏర్పాటు చేశారు. మండల పూజ ముగింపు వేడుకల్లో ఆలయ ఛైర్మన్ పాల ప్రకాష్, సెక్రటరి ఆర్.వెంకటేశ్వర్‌రెడ్డి, ఆలయ గురుస్వామి కొండా సత్యనారాయణస్వామి, ధర్మకర్తలు దాము ఆచారి, సుధాకర్‌స్వామి, ఆదినారా యణ, రమేష్‌బాబు, ఆలయ అర్చకులు కాళీచరణ్, కృష్ణస్వామి, అయ్యప్ప భక్తులు పాల్గొన్నారు.

## 2024 ఎంపీజే నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

ప్రొద్దుటూరు అర్బన్, జనవరి 2, ప్రభాతవార్త



ప్రొద్దుటూరు తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ నజీర్ అహ్మద్ చేతులమీదుగా ఎంపీజే 2024నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించడం జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎంపీజే ఒక మంచి సంస్థ అని, ప్రజల పక్షాన పోరాడే సంస్థ అని కొనిఆడారు. ఎంపీజే వారి నూతన క్యాలెండర్ ఆవిష్కరించడం సంతోషదగ్గ విశయం అని అన్నారు. కార్యక్రమంలో డిప్యూటి తహసీ ల్దార్ సుదర్శన్‌రెడ్డి, ఎంపీజే రాష్ట్ర కార్యదర్శి సలీం, జిల్లా అధ్యక్షుడు జాకీర్ ఉమ్రి, పట్టణ అధ్యక్షులు హుస్సేన్ బాష, కార్య దర్శి అస్లాం, సహాయకార్యదర్శి రవి, సభ్యులు, ఖాదర్‌బాష పాల్గొన్నారు.

## రాయలసీమ ఉద్యమనేత బొజ్జా దశరధరామిరెడ్డి, మల్లెల భాస్కర్ అరెస్ట్ అక్రమం



ప్రొద్దుటూరు అర్బన్, జనవరి 2, ప్రభాతవార్త

స్థానిక గాంధీ రోడ్డునందు రాయలసీమ ఉద్యమనేత బొజ్జ దశరధరామిరెడ్డి, మల్లెల బాస్కర్‌తో పాటు మరో నలుగురిని కర్నూలు జిల్లాలో అక్రమ అరెస్టును ప్రొద్దుటూరు నియోజికవర్గ న్యాయ విద్యార్థి విభాగం నాయకులు గంజికుంట నాగరాజు, రైతుసేవాసమంతి నాయకుడు రమణలు ఖండించారు. రాయలసీమలో రైతులు ఎదుర్కొంటున్న కష్టాల గురించి ప్రత్యేక పుస్తకాల రూపంలో ఉమ్మడి రాయలసీ జిల్లాల వ్యాప్తంగా సదస్సులు నిర్వమించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వ్యతిరేక విధానాలను ఎండగడుతున్నాడని, బొజ్జ దశరధరామిరెడ్డిని మంగళవారం పోలీసులు అరెస్ట్‌చేసి ఆత్మకూరు కోర్టులో హాజరు పరుచగా ఆత్మకూరు జుడిషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ బొజ్జా దశరధరామిరెడ్డికి పది రోజులు జుడిషియల్ రిమాండ్‌కు ఆదేశించారనిఅన్నారు. దీంతో పోలీసులు దశరధరామిరెడ్డిని కస్టడిలోని తీసుకొని నందికొట్కూర్ సబ్ జైలుకు రాయలసీమ ఉద్యమ నాయకుడు బొజ్జా దశరధరామిరెడ్డిని అక్రమంగా అరెస్ట్ చేశారని, రాయలసీమకు సాగు, త్రాగునీరు అడిగితే అరెస్ట్ చేయడం సిగ్గుచేటన్నారు. పోలీసులు రైతులను అతికష్టం మీద ప్రక్కకు నెట్టేసి దశరధరామిరెడ్డిని నందికొట్కూరు సబ్‌జైలుకు తరలించారు.